ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు


SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 98 బుధవారం 25 - 03 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-


Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 98 Wednesday 25 - 03 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-


## హైదరాబాద్ నగరాన్ని అద్భుత నగరంగా తీర్చిదిద్దుదాం

- మంత్రి శ్రీధర్ బాబు
- అందరి సహకారంతో హైదరాబాద్‌ను అద్భుత నగరంగా తీర్చిదిద్దుదాం
- హైదరాబాద్ నగర అభివృద్ధి, ప్రాజెక్టుల అమలుపై అసెంబ్లీలో సుదీర్ఘ చర్చ
- బీఆర్ఎస్ సభ్యుల ప్రశ్నకు మంత్రి శ్రీధర్ బాబు సమాధానం
- మూసీ విషయంలో బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందని విమర్శ
- రూ.16 వేల కోట్లతో నగరంలో పనులు
- హెచ్-సిటీ కింద రూ.7,032 కోట్ల అంచనాతో 26 పనులతో పాటు రూ.1,500 కోట్లతో 49 లింక్ రోడ్లు, రూ.7,406 కోట్లతో మూడు ఎలివేటెడ్ కారిడార్లకు ఆమోదం



**వార్త సంధ్య, హైదరాబాద్, మార్చి 24 :**
హైదరాబాద్ నగర అభివృద్ధి, ట్రాఫిక్ సమస్యలు, ప్రాజెక్టుల అమలు అంశాలపై శాసనసభలో సుదీర్ఘ చర్చ జరిగింది. ప్రశ్నోత్తరాల సమయంలో బీఆర్ఎస్ సభ్యుల ప్రశ్నకు ముఖ్యమంత్రి తరపున మంత్రి శ్రీధర్ బాబు సమాధానం ఇచ్చారు. హైదరాబాద్ నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారంతో కృషి చేస్తామని పేర్కొన్నారు. మూసీ విషయంలో బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందని అన్నారు. రూ.16 వేల - మిగతా 2 లో

## ఆంబోతుల కొట్లాటలో సామాన్యులే బలి



- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- గ్యాస్ సిలిండర్ల కొరతను నిరసిస్తూ గన్‌పార్కు వద్ద బీఆర్ఎస్ నిరసన
- గ్యాస్ కొరత లేదని కేంద్రం అబద్ధాలు చెబుతోందని విమర్శ
- పెట్రోలియం శాఖ తమ వద్ద లేదని రాష్ట్ర ప్రభుత్వం తప్పించుకుంటోందని మండిపాటు

**వార్త సంధ్య, హైదరాబాద్, మార్చి 24 :**
రాష్ట్రంలో నెలకొన్న గ్యాస్ సిలిండర్ల కొరతను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ క్రమంలో గన్‌పార్కు వద్ద కేటీఆర్ - మిగతా 2 లో

2 లో

## తెలంగాణలో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్ల ప్రక్రియ

- సర్వర్లలో సాంకేతిక లోపం
- రాష్ట్రవ్యాప్తంగా నిలిచిపోయిన రిజిస్ట్రేషన్ల ప్రక్రియ
- ఆగిపోయిన స్లాట్ బుకింగ్, చలాన్ల చెల్లింపులు
- ఇబ్బందిపడుతున్న కొనుగోలుదారులు, విక్రేతలు

### ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లికి కృతజ్ఞతలు తెలిపిన
## నెరా రాష్ట్ర వ్యవస్థాపక కమిటీ

**జర్నలిస్టుల హక్కుల సాధనకు నిరంతర కృషి చేస్తానని ఎమ్మెల్సీ హామీ**





**హైదరాబాద్, మార్చి 24 (వార్త సంధ్య) :** శాసనమండలిలో జర్నలిస్టుల సమస్యలను ప్రస్తావించిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావుకు న్యూస్ పేపర్స్ ఎడిటర్స్ రైట్స్ అసోసియేషన్ (నెరా) రాష్ట్ర వ్యవస్థాపక కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా భేటీ అయి ఆయనకు శాలువా కప్పి యూనియన్ మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల హక్కుల సాధన కోసం తన గొంతు వినిపిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సమస్యలపై సంబంధిత శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

**మండలిలో జర్నలిస్టుల సమస్యల ప్రస్తావన**

ఈ నెల 18న శాసనమండలిలో సుమారు ఆరు నిమిషాల పాటు మాట్లాడిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు జర్నలిస్టుల వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా పలు కీలక అంశాలను ప్రస్తావించారు. సమాజానికి కళ్లుగా, చెవులుగా పనిచేసే జర్నలిస్టులకు తగిన గుర్తింపు లేకపోవడం, భద్రతా లోపాలు, ఆర్థిక అస్థిరత వంటి సమస్యలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. రోజంతా ప్రజా సమస్యలపై పనిచేసే జర్నలిస్టులు తక్కువ వేతనాలతో కుటుంబ పోషణలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా ఫ్రీలాన్స్, చిన్న పత్రికలు మరియు వెబ్ మీడియా జర్నలిస్టులు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు.

**సంక్షేమ చర్యలపై సూచనలు**

జర్నలిస్టులకు ఆరోగ్య బీమా పథకాలు అందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని, క్యాష్‌లెస్ వైద్యం అందుబాటులోకి తేవాలని సూచించారు. హౌసింగ్ సైట్లు, పెన్షన్, ప్రమాద బీమా వంటి సంక్షేమ పథకాలను విస్తరించాలని కోరారు. జర్నలిస్టులపై పెరుగుతున్న దాడుల నేపథ్యంలో భద్రత కోసం కఠిన చట్టాలు అవసరమని పేర్కొన్నారు. అక్రిడేషన్ వ్యవస్థలో ఫీల్డ్, డెస్క్ జర్నలిస్టులకు సమాన అవకాశాలు కల్పించాలని, గడువులను పొడిగించి అర్హులందరికీ న్యాయం చేయాలని సూచించారు. మహిళా జర్నలిస్టులకు 33 శాతం రిజర్వేషన్, డిజిటల్ మీడియా జర్నలిస్టులకు గుర్తింపు, రైల్వేబస్సు పాస్ సౌకర్యాలు కల్పించాలని ప్రతిపాదించారు. జర్నలిస్టులు ప్రత్యేక మాన్యాలు కోరడం లేదని, కనీస భద్రత మరియు సంక్షేమం మాత్రమే ఆశిస్తున్నారని తెలిపారు.

**నెరా ఎమ్మెల్సీ మాట ముచ్చట**

మంగళవారం జరిగిన భేటీలో నెరా రాష్ట్ర అధ్యక్షుడు, ఓపెన్ ఫ్రేమ్ ఎడిటర్ కట్టా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి నరేందర్, ఉపాధ్యక్షుడు సెగ్గెం కిరణ్ కుమార్, కోశాధికారి ఎస్‌బిఎన్ చారి పాల్గొన్నారు. సుమారు 40 నిమిషాల పాటు జరిగిన సమావేశంలో జర్నలిస్టులు, పత్రిక ఎడిటర్లు ఎదుర్కొంటున్న వృత్తి సమస్యలు మరియు సంక్షేమ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. జర్నలిస్టుల సమస్యలపై సమగ్ర నివేదిక తయారు చేసి ఐఅండ్‌పీఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అందించాలని ఎమ్మెల్సీ సూచించారు. సమస్యల పరిష్కారానికి మంత్రి స్థాయిలో చర్చలు జరుగుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం నెరా రాష్ట్ర కమిటీ తరపున ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావును శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ పోరాటం కొనసాగుతుందని నెరా ప్రతినిధులు తెలిపారు.

## యూఏఈ, సౌదీల నుంచి భారత్‌కు బయల్దేరిన ఇంధన నౌకలు



- ఇరాన్ అనుమతి..
- పర్షియన్ గల్ఫ్‌లో ఉద్రిక్తతల నడుమ భారత్‌కు ఇంధన సరఫరా
- యూఏఈ, సౌదీ అరేబియా నుంచి బయల్దేరిన మూడు ఇంధన నౌకలు
- నౌకలకు పటిష్ట భద్రత కల్పిస్తున్న భారత నౌకాదళం
- నౌకల ప్రయాణానికి ఎలాంటి రుసుము తీసుకోలేదన్న ఇరాన్

**వార్త సంధ్య, ఢిల్లీ, మార్చి 24 :**
పర్షియన్ గల్ఫ్‌లో ఇరాన్, అమెరికా మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, దేశీయ ఇంధన అవసరాలను తీర్చేందుకు కేంద్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టింది. క్షిపణులు, డ్రోన్ల దాడులతో అట్టుడుకుతున్న సముద్ర మార్గంలో భారత నౌకాదళం పటిష్ట భద్రత నడుమ మూడు కీలక ఇంధన - మిగతా 2 లో

## మాట ఇచ్చాం... మార్పు తెచ్చాం



- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఉత్తరాంధ్రలో రూ.1.36 లక్షల కోట్ల పెట్టుబడితో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్
- ఈ పరిశ్రమతో ఉక్కు రంగంలో అగ్రస్థానానికి ఏపీ
- ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే ఇది సాధ్యమైందన్న సీఎం చంద్రబాబు
- గతంలో కబ్జాలు, భయం.. నేడు అభివృద్ధి, భవిష్యత్‌పై భరోసా కల్పించామన్న సీఎం
- ఈ ప్లాంట్‌తో లక్షలాది మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

**వార్త సంధ్య, అమరావతి, మార్చి 24 :**
ఏపీలో ప్రతిష్ఠాత్మకమైన ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు నిన్న అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద శంకుస్థాపన జరగడం తెలిసిందే. దీనిపై సీఎం చంద్రబాబు నేడు సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఉత్తరాంధ్ర భవిష్యత్‌కు ఆర్సెలర్ - మిగతా 2 లో



2 లో

## విజయవాడలో ఉగ్రలింకులు..

- అదుపులో ముగ్గురు యువకులు
- విజయవాడలో ఉగ్రవాద లింకులపై పోలీసుల ఆపరేషన్
- ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్న కౌంటర్ ఇంటెలిజెన్స్
- సోషల్ మీడియాలో ఉగ్రవాద అనుకూల పోస్టులు పెట్టినట్లు గుర్తింపు
- యువకుల నుంచి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాల స్వాధీనం
- ఏ సంస్థతో సంబంధాలున్నాయనే దానిపై కొనసాగుతున్న విచారణ

## రాజధాని అమరావతిలో సీసీ కెమెరాలు తప్పనిసరి

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- వరుస అగ్నిప్రమాదాలపై సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు
- ఏపీ రాజధాని అమరావతిలో వరుస అగ్నిప్రమాదాలు
- డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్, గుంటూరు ఎస్పీతో సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- వరుస అగ్నిప్రమాదాల వెనుక కుట్ర కోణంపై సీఎం అనుమానం
- పెట్రోలింగ్, డ్రోన్లతో నిఘా పెంచాలని అధికారులకు ఆదేశం
- అనుమానితులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం



**వార్త సంధ్య, అమరావతి, మార్చి 24 :**
రాజధాని అమరావతి నిర్మాణ ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. పనులు వేగంగా జరుగుతున్న సమయంలో వరుసగా చోటుచేసుకుంటున్న అగ్నిప్రమాదాల నేపథ్యంలో, ప్రతి నిర్మాణ సంస్థ తమ సామగ్రి నిల్వచేసే యార్డులో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. రాజధానిలో భద్రతా వైఫల్యాలకు ఆస్కారం లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి, రాజధానిలో పనులు ఊపందుకున్న తర్వాత జరుగుతున్న వరుస ఘటనలపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. రాయపూడి వద్ద హెచ్‌వోడీ టవర్ల నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలో ఓ సంస్థకు చెందిన పైపులు దగ్ధమైన ఘటనపై సచివాలయంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇంటెలిజెన్స్ చీఫ్ మహేశ్ కుమార్ లడ్డా, గుంటూరు ఎస్పీ వకుళ్ జిందాల్‌తో ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. - మిగతా 2 లో

# సంపాదకీయం

## ట్రంప్‌కు జ్ఞానోదయం!



'నీ గురించి నీకు తెలిసి, శత్రువు గురించి కూడా తెలిస్తే వంద యుద్ధాల్లోనైనా ఓటమి ఉండదు. నీ గురించి నీకు తెలిసినా, శత్రువు గురించి తెలియకపోతే మాత్రం ప్రతి విజయం తర్వాతా ఒక ఓటమి తప్పదు' అంటాడు పురాతన చైనా యుద్ధరంగ నిపుణుడు సన్‌జూ. శత్రువు గురించి తెలియటం సంగతలా ఉంచి తన గురించి తనకే తెలియని అయోమయంలో ఉన్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు గెలుపు రమ్మంటే ఎలా వస్తుంది? ఒమన్ మధ్యవర్తిత్వంలో అమెరికా, ఇరాన్‌ల మధ్య సాగుతున్న చర్చలు ఫలప్రదమయ్యే దశకు చేరాయని ఒమన్‌తో పాటు సాక్షాత్తూ అమెరికా ప్రతినిధి బృందం ప్రకటించిన కొన్ని గంటల్లోనే గత నెల 28న ఉన్నట్టుండి ఇరాన్‌పై యుద్ధ ప్రకటన చేసిన దుస్సాహసి ట్రంప్. తీరా ఇరాన్‌తో రెండురోజులుగా చర్చలు సాగుతున్నాయని, అందు వల్ల యుద్ధానికి అయిదు రోజుల విరామం ఇవ్వదల్చుకున్నామని సోమవారం ఆయన ప్రకటించారు. హోర్ముజ్ దిగ్బంధాన్ని 48 గంటల్లో ముగించకపోతే ఇరాన్ మౌలిక సదుపాయ వ్యవస్థలన్నిటినీ నాశనం చేస్తామని శనివారం ప్రకటించిన ట్రంప్ ఇలా యూటర్న్ తీసుకోవటం ఆశ్చర్యకర పరిణామం. ఇరాన్ మతాచార్యుడు అలీ ఖమేనీని హతమార్చటంతో మొదలుపెట్టి అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు గత 23 రోజులుగా నరమేధానికి పాల్పడ్డాయి. అన్నిటికన్నా అత్యంత ఘోరమైన ఉదంతం పసిపిల్లలు చదువుకుంటున్న బడిపై క్షిపణి దాడి చేసి 170 మంది ప్రాణాలు తీయడం. ఇక్కడితో ఆగలేదు. ఆ రెండు దేశాలూ క్షిపణులతో పెనువిధ్వంసాన్ని సృష్టించాయి. కొన్ని లక్షల జనావాసాలు ధ్వంసం చేశాయి. ఇరాన్ త్వరలోనే దాసోహం అంటుందని యుద్ధభేరి మోగించే ముందు అవి అంచనా వేసుకున్నాయి. అసలు ఇరాన్ అమ్ములపొదిలో ఆయుధాలేమిటన్న విషయంలోనే వాటికి స్పష్టత లేదు. అది అణ్వాయుధాల తయారీ దిశగా ముందుకెళ్తున్నదని చెప్పిన కారణం బూటకం. అదే నిజమైతే, అసలు దాని జోలికెళ్లడానికే వణికేవారు. ఉత్తర కొరియాను ఏం చేయగలుగుతున్నారు? అసలు ఇరాన్ దగ్గర 4,000 మైళ్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగల క్షిపణులున్నాయన్న సంగతి అది గురిచూసి కొట్టేదాకా తెలియదు. పశ్చిమాసియా కొరివితో తలగోక్కోవటం ట్రంప్‌తోనే మొదలు కాలేదు. ఇరాన్‌లో 1953లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన మహమ్మద్ మొసాదిఖ్ ప్రభుత్వాన్ని బ్రిటన్‌తో కుట్రపన్ని పడగొట్టిన ఘనుడు నాటి అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్. ఆ దురంతం తర్వాత ఇరాన్ ప్రజలతో అమెరికాకు సత్సంబంధాలు లేవు. మొసదిఖ్ స్థానంలో వచ్చిన మహమ్మద్ రెజా షా పహ్లవి 25 ఏళ్ల పాటు ఇరాన్ సంపద దోచిపెట్టగా 1979లో ఆ నియంతను జనం తరిమికొట్టారు. నాటి అమెరికా అధినేత జిమ్మీ కార్టర్ తమవారిని చెర నుంచి విడిపించటానికి చేసిన యత్నం బెడిసికొట్టింది. ఇక ఇరాక్‌లో 2003లో జార్జి బుష్... 2011లో లిబియా, సిరియాల్లో ఒబామా తలలు బొప్పికట్టించుకున్నారు. పశ్చిమాసియాలో ఏకైక పెత్తందారుగా ఆవిర్భవించాలన్న ఇజ్రాయెల్ కల చాలా పాతది. గత అధ్యక్షులంతా దీన్ని తోసిపుచ్చగా తొలిసారి ట్రంప్ తన సలహాదారుల మాటనూ, నిఘా వర్గాల హెచ్చరికలనూ బేఖాతరుచేసి ఈ దుస్సాహసానికి దిగారు. పర్యవసానంగా అమెరికా కల్పిస్తామంటున్న భద్రత ఉత్త డొల్ల అని గల్ఫ్ దేశాలు గ్రహించాయి. చరిత్రలో ట్రంప్‌కు సాటిరాగల ఒకే ఒకడు నెపోలియన్ బోనపార్టే. యూరొప్‌ను జయించి, రష్యాను సైతం దురాక్రమించాలని 1812లో వెళ్లిన నెపోలియన్ అక్కడి భౌగోళిక స్థితిగతులపై అంచనా లేక ఏకంగా 6 లక్షలమంది సైన్యాన్ని కోల్పోయాడు. అతడి పతనానికి అదే నాంది. ఇంతకూ తాజా ప్రకటనకైనా ట్రంప్ కట్టుబడతారా లేదా అన్నది చెప్పలేం. ఇరాన్ మాత్రం ససేమిరా అంటున్నది. అక్కడ నాయకత్వాన్ని అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు తుడిచి పెట్టడంవల్ల ఈ దుఃస్థితి ఏర్పడింది. అయినా ప్రపంచ శాంతిని దృష్టిలో పెట్టుకుని ఒక మెట్టు దిగడానికి ఇరాన్ సిద్ధపడాలి. ఆ దిశగా మధ్యవర్తులు ప్రయత్నించాలి. అటు ట్రంప్ భేషజాలు కట్టిపెట్టాలి. ఇరాన్ దాడుల్లో నష్టపోయిన గల్ఫ్ దేశాలకు నష్టపరిహారం చెల్లించటంతో పాటు, ఇరాన్‌కు కలిగిన నష్టాన్ని కూడా భర్తీ చేస్తేనే ఆ దేశాన్ని ఒప్పించటం సాధ్యమని గ్రహించాలి. ఇప్పటికైనా ఆయన తెలివి తెచ్చుకోవాలి.

## మాట ఇచ్చాం... మార్పు తెచ్చాం




**మొదటిపేజీ తరువాయి -** మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఓ దిక్సూచి అని అభివర్ణించారు. డబుల్ ఇంజన్ సర్కారుతోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ సాధ్యమైందంటూ ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. "మాట ఇచ్చాం... మార్పు తెచ్చాం. ప్రజలు ఇచ్చిన అధికారంతో ప్రతీ రంగంలో, ప్రతీ ప్రాంతంలో మార్పు తెచ్చి చూపిస్తున్నాం. ఉత్తరాంధ్రలో ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ రాకతో గొప్ప ముందడుగు వేశాం. 21 నెలల క్రితం కబ్జాలు, కూల్చివేతలు, కేసులతో అభద్రత, భయం, మానసిక క్షోభతో అల్లాడిన ఉత్తరాంధ్ర ప్రాంతంలో... నేడు అభివృద్ధి, అవకాశాలు, ఆకాంక్షలతో అన్ని చోట్లా ఆనందాన్ని, భవిష్యత్ పై భరోసాను తీసుకువచ్చాం. ఆంధ్రుల హక్కు అని పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమ మన ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిస్తే... ఇప్పుడు అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు అవుతున్న ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా పరిశ్రమ ఉత్తరాంధ్ర భవిష్యత్‌కు నూతన దిక్సూచి అవుతుంది. రూ.1.36 లక్షల కోట్ల పెట్టుబడితో రెండు దశల్లో ఏర్పాటు అవుతున్న ఉక్కు కర్మాగారం ఉత్తరాంధ్రను ఉక్కు ఆంధ్రాగా మారుస్తుంది. ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ నిర్మాణంతో ఉక్కు రంగంలో ఏపీ దేశంలో అత్యున్నత స్థానానికి చేరుకుంటుంది. గౌరవ ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వ సహకారం వల్లనే 21 నెలల్లో ఇంత పెద్ద ప్లాంట్‌ను రాష్ట్రానికి తీసుకురాగలిగాం. ప్లాంట్‌కు అవసరమైన ముడి ఖనిజం సరఫరా నుంచి అనుమతుల వరకు కేంద్రం వేగవంతమైన, సానుకూల నిర్ణయాలతో ప్రతి దశలోనూ ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చింది. డబుల్ ఇంజన్ సర్కారు ప్రగతిశీల నిర్ణయాల వల్లనే ఈ ప్రాంతంలో ఒక స్టీల్ సిటీ నిర్మితమవుతోంది. యువతకు లక్షల సంఖ్యలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయి. వచ్చే మూడేళ్లలోనే ఈ ప్రాంతంలో అన్ని రంగాల్లో, అన్ని విధాలా అభివృద్ధి ఫలాలు అందుతాయి. భారతదేశంలోనే అతి పెద్ద స్టీల్ ప్లాంట్‌కు అడుగులు పడిన సందర్భంగా ఉత్తరాంధ్ర ప్రజలకు శుభాకాంక్షలు" అంటూ సీఎం చంద్రబాబు తన పోస్టులో పేర్కొన్నారు.

## విజయవాడలో ఉగ్రలింకులు..



**మొదటిపేజీ తరువాయి -** విజయవాడలో ఉగ్రవాద కార్యకలాపాలతో సంబంధాలు న్నాయనే అనుమానంతో ముగ్గురు యువకులను ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ (సీఐ) పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వించిపేటకు చెందిన ఇద్దరు 21 ఏళ్ల యువకులతో పాటు భవానీపురానికి చెందిన 20 ఏళ్ల యువకుడిని అధికారులు రహస్యంగా విచారిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఉగ్రమూలాలపై కేంద్ర నిఘా వర్గాలు హెచ్చరికలు జారీ చేయడంతో రాష్ట్ర సీఐ సెల్ అధికారులు నిరంతర నిఘా చేపట్టారు. ఈ నిఘాలో భాగంగా సోషల్ మీడియా కార్యకలాపాలపై దృష్టి సారించిన అధికారులకు, ఈ ముగ్గురు యువకులు ఉగ్రవాద సంస్థలకు అనుకూలంగా పోస్టులు పెడుతున్నట్లు తెలిసింది. దీంతో వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు, వారి నివాసాల్లో సోదాలు నిర్వహించి ముగ్గురినీ అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. పోలీసుల ప్రాథమిక విచారణలో ఈ యువకులు విదేశాల్లోని ఉగ్రవాద చర్యలకు ఆకర్షితులై సోషల్ మీడియాలో ఆకర్షణీయమైన పోస్టులు పెట్టినట్లు అంగీకరించినట్లు తెలిసింది. ప్రస్తుతం వీరిని రహస్య ప్రదేశంలో విచారిస్తున్నారు. వీరికి ఏ ఉగ్రవాద సంస్థతో సంబంధాలు ఉన్నాయి? వీరిని ఎవరు ప్రోత్సహిస్తున్నారు? సోషల్ మీడియా ఖాతాల్లోని లింకులు ఎక్కడివి? అనే కోణాల్లో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన విజయవాడలో కలకలం రేపింది.

## మహిళా రిజర్వేషన్లపై కేంద్రం కీలక ముందడుగు



**మొదటిపేజీ తరువాయి -** నియోజకవర్గాల పునర్విభజన జరిగిన తర్వాతే మహిళా రిజర్వేషన్లు అమలవుతాయి. అయితే ఈ ప్రక్రియకు చాలా సమయం పట్టే అవకాశం ఉండటంతో ప్రభుత్వం తన ప్రణాళికను మార్చుకుంది. జాప్యాన్ని నివారించేందుకు, రాబోయే జనాభా లెక్కల కోసం ఎదురుచూడకుండా, 2011 జనాభా లెక్కల ఆధారంగానే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని నిర్ణయించింది. దీనికోసం రాజ్యాంగ సవరణ బిల్లుతో పాటు డీలిమిటేషన్‌కు సంబంధించిన మరో బిల్లును తీసుకురానుంది. రాజ్యాంగ సవరణకు పార్లమెంట్ ఉభయ సభల్లో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. ఈ నేపథ్యంలో మద్దతు కూడగట్టే బాధ్యతను కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా చేపట్టారు. సోమవారం ఆయన ఎన్డీయే పక్షాలతో పాటు వైసీపీ, బీజేడీ, సమాజ్‌వాదీ పార్టీ వంటి విపక్ష పార్టీలతో కూడా వేర్వేరుగా సమావేశమయ్యారు. అయితే, కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ వంటి పార్టీలు ఈ సమావేశానికి దూరంగా ఉన్నాయి. మహిళా కోటాలో ఓబీసీలకు కూడా ఉప-కోటా ఉండాలని కాంగ్రెస్, ఎస్పీ వంటి పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి.

**ప్రతిపాదన అమలైతే రాష్ట్రాల వారీగా భారీగా పెరగనున్న లోక్‌సభ సీట్ల సంఖ్య**

ఈ కొత్త ప్రతిపాదన అమలైతే రాష్ట్రాల వారీగా లోక్‌సభ సీట్ల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. ఉదాహరణకు, ఉత్తరప్రదేశ్‌లో 80 నుంచి 120కి, బీహార్‌లో 40 నుంచి 60కి, కేరళలో 20 నుంచి 30కి సీట్లు పెరుగుతాయి. అలాగే ఏపీలో 25 నుంచి 38కి, తెలంగాణలో 17 నుంచి 26కి పెరుగుతాయి. జనాభా నియంత్రణ పాటించడం వల్ల తమ ప్రాతినిధ్యం తగ్గుతుందని ఆందోళన చెందుతున్న దక్షిణాది రాష్ట్రాల అనుమానాలను నివృత్తి చేసేందుకే, అన్ని రాష్ట్రాల్లో దామాషా ప్రకారం 50 శాతం సీట్లు పెంచుతున్నట్లు ప్రభుత్వం వివరిస్తోంది. ఎస్సీ, ఎస్టీ రిజర్వ్ స్థానాలు కూడా ఇదే నిష్పత్తిలో 84 నుంచి 126కి, 47 నుంచి 70కి పెరుగుతాయి. ఏప్రిల్ 4తో ముగియనున్న బడ్జెట్ సమావేశాల్లోనే ఈ బిల్లులను ఆమోదింపజేసుకోవాలని ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. వీలుకాకపోతే దీనికోసమే ప్రత్యేకంగా పార్లమెంట్ సమావేశాలు నిర్వహించే ఆలోచనలో కూడా ఉన్నట్లు సమాచారం.

## యూఏఈ, సౌదీల నుంచి భారత్‌కు బయల్దేరిన ఇంధన నౌకలు

**మొదటిపేజీ తరువాయి -** నౌకలు భారత్‌కు బయల్దేరాయి. పరిస్థితి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, నౌకాదళ అధిపతి అడ్మిరల్ దినేశ్ త్రిపాఠి తన ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ పర్యటనను సైతం రద్దు చేసుకున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం యూఏఈ నుంచి రెండు ఎల్పీజీ క్యారియర్లు, సౌదీ అరేబియా నుంచి ఒక ముడిచమురు నౌక భారత్ వైపు ప్రయాణిస్తున్నాయి. భారత జెండాతో ఉన్న 'ఎంవీ జగ వసంత్', 'ఎంవీ పైన్ గ్యాస్' అనే రెండు ఎల్పీజీ నౌకలు సోమవారం ఉదయం యూఏఈ పోర్టుల నుంచి బయల్దేరాయి. అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని దాటేందుకు ఇరాన్ అనుమతి ఇవ్వడంతో ఈ నౌకలు తమ ప్రయాణాన్ని ప్రారంభించాయి. షిప్పింగ్ మంత్రిత్వ శాఖ ప్రకారం ఈ రెండు నౌకల్లో కలిపి 92,612 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ ఉంది. వీటిలో 33, 27 మంది భారతీయ సిబ్బంది ఉన్నారు. గల్ఫ్ ఆఫ్ ఒమాన్‌లో ప్రవేశించాక, భారత నౌకాదళ యుద్ధనౌకలు వీటికి 24 గంటల పాటు ఎస్కార్ట్‌గా వ్యవహరిస్తాయి. 'ఎంవీ జగ వసంత్' ఈ నెల 26న కాండ్లా పోర్టుకు, 'పైన్ గ్యాస్' ఈ నెల 26న న్యూ మంగళూరు పోర్టుకు చేరుకునే అవకాశం ఉంది. మరోవైపు సౌదీ అరేబియాలోని యన్బు పోర్టులో 'ఎంటీ కల్లిస్టా' అనే ముడిచమురు నౌక లోడింగ్ పూర్తి చేసుకుని ఇవాళ భారత్‌లోని పారాదీప్ పోర్టుకు బయల్దేరనుంది. గల్ఫ్ ఆఫ్ ఏడెన్ మీదుగా సాగే ఈ నౌక ప్రయాణంలోనూ భారత నౌకాదళం భద్రత కల్పిస్తుంది. హర్మూజ్ జలసంధి గుండా వెళ్లేందుకు ఒక్కో నౌకకు 2 మిలియన్ డాలర్లు ఇరాన్ డిమాండ్ చేస్తోందన్న వార్తలను ఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయం ఖండించింది. నౌకల ప్రయాణానికి ఎలాంటి రుసుము వసూలు చేయడం లేదని స్పష్టం చేసింది. అయితే, తమ జలసంధిలో భారత యుద్ధనౌకల ఎస్కార్ట్‌కు ఇరాన్ అనుమతించడం లేదు. గల్ఫ్‌లో నిరంతరం జరుగుతున్న దాడుల కారణంగా అక్కడి నౌకల్లోని భారత సిబ్బంది తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. వారికి ధైర్యం చెప్పేందుకు నౌకాదళ అధికారులు, నౌకల యజమానులు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. భారత జెండా ఉన్న నౌకల భద్రత కోసం కోల్‌కతా క్లాస్ డిస్ట్రాయర్లను గల్ఫ్ ఆఫ్ ఒమన్, గల్ఫ్ ఆఫ్ ఏడెన్ ప్రాంతాల్లో మోహరించాలని నరేంద్ర మోదీ ప్రభుత్వం నౌకాదళాన్ని ఆదేశించింది. సహాయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని భారత నౌకల కెప్టెన్లకు భరోసా ఇస్తున్నారు.

## మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు పాపారావు లొంగుబాటు



**మొదటిపేజీ తరువాయి -** ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌ను నక్సల్ రహితంగా మారుస్తామని ప్రభుత్వం విధించుకున్న గడువుకు వారం రోజుల ముందే ఒక చారిత్రక పరిణామం చోటుచేసుకుంది. బస్తర్‌లో కార్యకలాపాలు సాగిస్తున్న చివరి అగ్రశ్రేణి మావోయిస్టు కమాండర్ పాపారావు అలియాస్ మంగు తన సాయుధ బృందంతో సహా పోలీసులకు లొంగిపోయాడు. ఈ పరిణామం మావోయిస్టు ఉద్యమానికి గట్టి ఎదురుదెబ్బగా భావిస్తున్నారు. సుక్మా జిల్లాకు చెందిన 56 ఏళ్ల పాపారావు, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీలో సీనియర్ సభ్యుడు. ఇతను బీజాపూర్ జిల్లాలోని కుట్రు పోలీస్ స్టేషన్‌లో 17 మంది అనుచరులతో (10 మంది పురుషులు, 8 మంది మహిళలు) కలిసి లొంగిపోయాడు. వీరి నుంచి 8 ఏకే-47 రైఫిళ్లు, ఒక ఎస్‌ఎల్ఆర్, ఒక ఇన్సాస్ రైఫిల్‌ను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. పాపారావు తలపై రూ.25 లక్షల రివార్డు ఉంది. హిడ్మా ఎన్‌కౌంటర్ తర్వాత బస్తర్‌లో మోస్ట్ వాంటెడ్ నక్సలైట్‌గా పాపారావు ఉన్నాడు. ఈ విషయాన్ని ఛత్తీస్‌గఢ్ హోం మంత్రి, ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ ధృవీకరించారు. పాపారావు లొంగుబాటుతో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీలో ఇక క్రియాశీల సభ్యులెవరూ లేరని ఆయన తెలిపారు. లొంగిపోయే ముందు తాను పాపారావుతో ఫోన్‌లో మాట్లాడినట్లు వెల్లడించారు. రాష్ట్రం వెలుపల కేవలం ఇద్దరు అగ్ర నేతలు మిషిర్ బెస్రా, గణపతి మాత్రమే మిగిలి ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. పాపారావు లొంగుబాటుతో బస్తర్‌లో సాయుధ నక్సలిజం పూర్తిగా అంతమైందని ప్రభుత్వం ప్రకటించింది. అయితే, ఈ పరిణామంపై రాష్ట్ర కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేసింది. గడువు ముగిసిన తర్వాత అమాయక ఆదివాసులపై వేధింపులు పెరిగే ప్రమాదం ఉందని, వారిపై నక్సలైట్లు అనే ముద్ర వేసి అరెస్టులు చేయవచ్చని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు దీపక్ బైజ్ హెచ్చరించారు. బస్తర్ సహజ వనరులను ప్రైవేట్ కంపెనీలకు అప్పగించే ప్రమాదం కూడా ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.

## రాజధాని అమరావతిలో సీసీ కెమెరాలు తప్పనిసరి

**మొదటిపేజీ తరువాయి -** ఈ వరుస ఘటనలు ప్రమాదవశాత్తు జరుగుతున్నాయా, లేక వీటి వెనుక కుట్ర కోణం ఏమైనా ఉందా అనే విషయంపై నిగ్గు తేల్చాలని అధికారులను ఆదేశించారు. ఘటన జరిగిన తీరు, అంత త్వరగా మంటలు వ్యాపించడానికి గల కారణాలను ఫోరెన్సిక్ ఆధారాలతో సహా వెలికితీయాలని సూచించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "రాజధానిలో పెద్దఎత్తున నిర్మాణ పనులు జరుగుతున్నాయి. కోట్ల విలువైన సామగ్రిని నిల్వ చేశారు. ఇలాంటి సమయంలో జరుగుతున్న ఘటనల వల్ల పనులకు అనవసర అడ్డంకులు ఏర్పడతాయి. కాబట్టి పటిష్ఠ చర్యలు తీసుకోవాలి" అని అన్నారు. రాజధాని ప్రాంతంలో అదనపు పెట్రోలింగ్ నిర్వహించాలని, డ్రోన్ కెమెరాల ద్వారా భద్రతను పర్యవేక్షించాలని సూచించారు. నిర్మాణ సంస్థలు కూడా తమ వంతుగా సామగ్రి నిల్వ కేంద్రాల వద్ద వ్యక్తిగత భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేశారు. అనుమానితుల కదలికలపై నిఘా పెట్టాలని, వారి రాకపోకలను గమనిస్తూ అవసరమైతే ప్రశ్నించాలని ముఖ్యమంత్రి తెలిపారు. రాజధానిలో అలజడి సృష్టించాలని ఎవరైనా ప్రయత్నిస్తున్నట్టు తేలితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని, అలాంటి వారిపై అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవాలని చంద్రబాబు పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు.

## తెలంగాణలో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్ల ప్రక్రియ

**మొదటిపేజీ తరువాయి -** తెలంగాణ రాష్ట్రంలో మంగళవారం ఉదయం నుంచి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నిలిచిపోయింది. ప్రధాన సర్వర్లలో సాంకేతిక సమస్యల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు ఆటంకం ఏర్పడింది. స్లాట్ బుకింగ్, చలాన్ల చెల్లింపులు పూర్తిగా ఆగిపోయాయి. స్లాట్ బుక్ చేసుకున్నవారు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్లాట్ బుకింగ్, డాక్యుమెంట్ వెరిఫికేషన్, ఈ-కేవైసీ ప్రక్రియతో పాటు అన్ని కార్యకలాపాలు నిలిచిపోయాయి. భూబదలాయింపు రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. స్లాట్లు బుక్ చేసుకున్నవారు, కొనుగోలుదారులు, విక్రేతలు ఉదయం నుంచి రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ప్రధాన సర్వర్లలో సాంకేతిక లోపం తలెత్తిన నేపథ్యంలో, అధికారులు సాంకేతిక బృందాలను రంగంలోకి దింపారు. సర్వర్ వ్యవస్థను పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తున్నారు.

## ఆంబోతుల కొట్లాటలో సామాన్యులే బలి




**మొదటిపేజీ తరువాయి -** నేతృత్వంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గ్యాస్ సిలిండర్ల ప్లకార్డులతో వినూత్నంగా నిరసన తెలిపారు. అంతర్జాతీయ పరిణామాల సాకుతో సామాన్యులకు సిలిండర్లు దొరకకుండా చేస్తున్నారని, గంటల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సిన పరిస్థితి దాపురించిందని కేటీఆర్ మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ కొరత లేదని అబద్ధాలు చెబుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం పెట్రోలియం శాఖ తమ పరిధిలో లేదని తప్పించుకుంటోందని కేటీఆర్ ధ్వజమెత్తారు. వీరిద్దరి వైఖరి "ఆంబోతుల కొట్లాటలో లేగదూడలు బలైనట్లు" సామాన్య ప్రజల పాలిట శాపంగా మారిందని ఎద్దేవా చేశారు. భవిష్యత్తులో గ్యాస్ సిలిండర్ బరువును 14 కిలోల నుంచి 10 కిలోలకు తగ్గించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని, ఇది ప్రజల జేబులకు చిల్లు పెట్టడమేనని ఆయన ఆరోపించారు. గ్యాస్ సరఫరాపై నెలకొన్న అయోమయాన్ని తొలగించేలా ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని, కేంద్రం వెంటనే జోక్యం చేసుకుని కొరత తీర్చాలని డిమాండ్ చేశారు.

## హైదరాబాద్‌ను అద్భుత నగరంగా తీర్చిదిద్దుదాం


**మొదటిపేజీ తరువాయి -** కోట్లతో నగరంలో పనులు చేస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధిపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రెండేళ్లలో కేవలం రూ.122 కోట్లు ఖర్చు చేస్తే పనులు ఎప్పుడు పూర్తవుతాయని ప్రశ్నించారు.

**భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు :** రాజధాని నగర అభివృద్ధి, ప్రాజెక్టుల అమలు అంశాలపై రాష్ట్ర శాసనసభలో సుదీర్ఘ చర్చ జరిగింది. దీనిలో సభ్యుల ప్రశ్నకు మంత్రి శ్రీధర్ బాబు సమాధానం ఇచ్చారు. హెచ్-సిటీ కింద రూ.7,032 కోట్ల అంచనాతో 26 పనులతో పాటు రూ.1,500 కోట్లతో 49 లింక్ రోడ్లు, రూ.7,406 కోట్లతో మూడు ఎలివేటెడ్ కారిడార్లకు ఆమోదం ఇచ్చినట్టు వెల్లడించారు. రెండేళ్లలో రూ.122 కోట్లు ఖర్చు చేశామన్నారు. 2026-27లో రూ.2250 కోట్లు ఖర్చు చేస్తామని స్పష్టం చేశారు. నగరంలో ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు.

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేల విమర్శలు :** అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. హైదరాబాద్ నగరంపై ప్రభుత్వానికి ఇంత నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో ఎస్ఆర్‌డీపీ ద్వారా ట్రాఫిక్‌ను 30 నుంచి 40 శాతం వరకు తగ్గించామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.16 వేల కోట్ల పనులు ప్రారంభించి, 26 నెలల్లో కేవలం రూ.120 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మూసీపై ఈస్ట్-వెస్ట్ కారిడార్ అభివృద్ధి చేస్తే రద్దీ తగ్గుతుందని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఖర్చు చూస్తే పనులు తమ మనవళ్లు చూస్తారేమోనని విమర్శించారు. నగరంలో రోడ్లు దారుణంగా తయారయ్యాయని ముఠా గోపాల్ తెలిపారు. పాత పనులను రద్దు చేసి కొత్త టెండర్ల పేరుతో ఆలస్యం చేస్తున్నారని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.

**ప్రోటోకాల్ పాటించడం లేదు :** బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన పనులను కాంగ్రెస్ తమవిగా చెప్పుకుంటోందని తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. అభివృద్ధి నిధులు ఇవ్వడం లేదని, ప్రోటోకాల్ పాటించడం లేదని అన్నారు. జవహర్ నగర్ డంప్ యార్డ్ సమస్యను ప్రస్తావించిన మల్లారెడ్డి ఆ ప్రాంతానికి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. నగరంలో అభివృద్ధి పనులు స్తబ్దుగా ఉన్నాయని, ముఖ్యమంత్రి అధికారిక కార్యక్రమంలో ఎన్నికల్లో ఓటమి పాలైన వారి పేర్లు ఎలా పెడతారని ప్రశ్నించారు.

**అవసరానికి అనుగుణంగా మార్పులు :** గత ప్రభుత్వం ప్రారంభించిన పనులను ఎక్కడా ఆపలేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. అవసరానికి అనుగుణంగా కొన్ని మార్పులు మాత్రమే చేశామని తెలిపారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు త్వరలో వేగవంతం అవుతాయని చెప్పారు. హైదరాబాద్ వేగంగా విస్తరిస్తోందని, భవిష్యత్ ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మూసీ అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రోటోకాల్ ఉల్లంఘనలు చాలా జరిగాయని పేర్కొన్నారు.



**వచ్చే ఎన్నికల నాటికి గణనీయమైన పురోగతి :** కేంద్రం తెలంగాణకు మరిన్ని నిధులు ఇవ్వాలని డిమాండ్ చేసిన మంత్రి, రాష్ట్రంలోని కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలు ప్రయత్నాలు చేయాలని కోరారు. ఎమ్మెల్యేలతో త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల నాటికి గణనీయమైన పురోగతి చూపిస్తామని అందరమూ కలిసి హైదరాబాద్‌ను అద్భుత నగరంగా తీర్చిదిద్దుదామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. "హైదరాబాద్‌లో పనుల కోసం 2026-27లో 2250 కోట్లు ఖర్చు చేస్తాం. మనవళ్ల వరకు చూడాల్సిన అవసరం లేదు వచ్చే ఎన్నికల నాటికి గణనీయమైన పురోగతి సాధిస్తాం. మూసీ విషయంలో మంచి ఆలోచనతో ఉన్నప్పటికీ బీఆర్ఎస్ రాజకీయం చేస్తోంది. హైదరాబాద్ భారీగా వలసలు కొనసాగుతున్నాయి. ట్రాఫిక్ సమస్యపై పెద్ద ఎత్తున దృష్టి సారిస్తున్నాం. అందులో భాగంగా ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చేస్తున్నాం."

RNI TGTEL/25/A5065

## పరిపూర్ణ ఆశ్రమంలో ఘనంగా హీరాన్ క్షత్రజ్ఞ జన్మదిన వేడుకలు...




**తిరువూరు,మార్చి 24(వార్త సంధ్య):- ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం :** తిరువూరు లో ఉన్న పరిపూర్ణ బాలల ఆశ్రమం నందు ఇనుగంటి కుటుంబం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తిరువూరు పట్టణం దారా పూర్ణయ్య టౌన్ షిప్ లో నివసిస్తున్న ఇనుగంటి జగన్నాధ రాయణం, వేణు కుమారి దంపతుల కుమార్తె, అల్లుడు తమిళనాడు చెన్నై లో నివసిస్తున్న కోటగిరి వంశీధర్, పూజిత దంపతుల కుమారుడు హీరాన్ క్షత్రజ్ఞ జన్మదినాన్ని పురస్కరించు కొని ఈ సేవా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని చిన్నారులు హీరాన్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి చిన్నారులకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో హీరాన్ తాత, అమ్మమ్మ ఇనుగంటి జగన్నాధ రాయణం, వేణు కుమారి గార్లు పాల్గొని ఆశీర్వాదాలు అందిం చారు.పరిపూర్ణ ఆశ్రమ నిర్వాహకులు సిరికొండ నాగేశ్వరరావు, వరలక్ష్మి ఇనుగంటి కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బి.టి రోడ్ నిర్మాణం పనులను పర్యవేక్షించిన బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి



**హయత్‌నగర్ ప్రతినిధి,వార్తా సంధ్య, మార్చి 24:** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని విజయపురి కాలనీ ఫేస్ 1 కాలనీలో జరుగుతున్న బి.టి రోడ్ నిర్మాణం పనులను బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానని ,నాణ్యత పరిమాణాలతో పనులను నిర్వహించాలని మరియు కాలనీలలో ఏ సమస్యలైనా సరే తమ దృష్టికి తీసుకొస్తే సకాలంలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రావు, శ్రీనివాస్ రావు ,మాణిక్ ప్రభు మరియు బిజెపి పార్టీ బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఏన్.జి.ఓస్.కాలనీ గ్రంథాలయం పనులు ప్రారంభం - ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**హయత్‌నగర్ ప్రతినిధి,వార్తా సంధ్య, మార్చి 24:** ఏన్.జి.ఓస్ కాలనీ పెద్దలు మరియు కాలనీవాసులందరు కలిసి లైబ్రరీ గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా కాలనీవాసులు అందరు గ్రంథాలయం పనులు వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్యే ని కోరడం జరిగింది.స్పందించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గ్రంథాలయం పనులు తాను ఎప్పుడు ఆపలేదని కొందరు బి.జె.పి.కార్పొరేటర్ల దుందుడుకు చర్యల కారణంగా పనులు నిలిచిపోయాయని ఎమ్మెల్యే తెలిపారు.గ్రంథాలయం పనులు రేపటి నుండి ప్రారంభించాలని అక్కడే ఉన్న గ్రంథలయం ఈ.ఈ.మరియు డి.ఈ ను అదేశించడం జరిగింది. గ్రంథాలయం పనులు ప్రారంభం కానుండడంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కాలనీ పెద్దలందరు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని మరియు బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి ని సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్జీవోస్ కాలనీపెద్దలు సోమయాజులు,పంపన్న వెంకటేశ్వర,శివనాగేశ్వర్ రావు,వేముల జైపాల్ రెడ్డి,వర్ధని,శశిధర్ రెడ్డి,ఓంప్రకేష్,భూషణ్,విశ్వనాథం,శ్యాంకుమార్,ఆనంద్ ఎన్జీవోస్ కాలనీపెద్దలు,చుట్టుపక్కల కాలనీపెద్దలు మరియు భారస నాయకులు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అనిల్ చౌదరీ,యూత్ అధ్యక్షులు మునగాల రాఘవేందర్ రావు,కొంగర మహేష్,నీళ్ల రాజశేఖర్ గౌడ్,నరేందర్ గౌడ్,శ్రీకాంత్ రెడ్డి,అమర్థ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి కి శాలువాతో సత్కరించిన ప్రశాంత్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



**హయత్‌నగర్ ప్రతినిధి,వార్తా సంధ్య, మార్చి 24:** వనస్థలిపురం డివిజన్ ప్రశాంత్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, డివిజన్ మాజీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి కి ఆయన చేసిన అభివృద్ధి పనులకుగాను శాలువా సత్కారం. కాలనీలో ఆయన హయాంలో పూర్తయిన ముఖ్యమైన పనులు అయిన ప్రశాంత్ నగర్ నుంచి స్టార్ట్ మార్కెట్ రోడ్ నిర్మాణం, 40 ఫీట్ పార్క్ సీసీ రోడ్, అమ్మవారి ఆలయం సీసీ రోడ్, ఓపెన్ జిమ్ ఏర్పాటు వంటి పనులను స్థానికులు ప్రత్యేకంగా గుర్తుచేసుకున్నారు. అలాగే ప్రస్తుతం కొనసాగుతున్న మహిళా మండలి భవనం నిర్మాణం, సీనియర్ సిటిజన్ భవనం మరియు యోగా షెడ్ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో ప్రారంభం కావాల్సిన డ్రైనేజ్ పైప్ లైన్, సీసీ రోడ్లు మరియు హుడా నుంచి జీహెచ్ఎంసీ పార్క్ కన్వర్షన్ పనులు త్వరగా ప్రారంభించాలని కాలనీ ప్రజలు కోరారు. ఈ శాలువా సత్కారం కార్యక్రమంలో ప్రశాంత్ నగర్ కాలనీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి యూవీఎన్ బాబు నేలపాటి రామారావు మరియు కార్యవర్గ సభ్యులు, సీనియర్ సిటిజన్లు వీర స్వామి , బీజేఎం రెడ్డి, కాలనీ పెద్దలు యుగేందర్ రెడ్డి, బాలాజీ నాథ్, కృష్ణమూర్తి, భుజంగ రెడ్డి మరియు మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, వనస్థలిపురం డివిజన్ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడుతూ, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా అభివృద్ధి పనులు కొనసాగించేందుకు మళ్లీ కార్పొరేటర్‌గా ఎన్నికై ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.

# ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు నాణ్యమైన సేవలకు ప్రతీకలుగా నిలవాలి

**ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రుల ఆకస్మిక తనిఖీ**

**నాణ్యమైన సేవలే లక్ష్యం గా పనిచేయాలి**

**భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్**



**భద్రాద్రి జిల్లా బ్యూరో, మార్చి 24 (వార్త సంధ్య) :** ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే ఆదర్శ కేంద్రాలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు . మంగళవారం అన్నపురెడ్డిపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన ఆయన, ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు అన్నపురెడ్డిపల్లి గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యా మరియు వైద్య సేవల అమలును సమగ్రంగా పరిశీలించారు. మొదటగా ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, మందుల గది, ప్రయోగశాల (ల్యాబ్), ఇన్‌పేషెంట్ విభాగం, స్టాక్ రిజిస్టర్, సిబ్బంది హాజరు రిజిస్టర్‌లను పరిశీలించారు. అవుట్‌పేషెంట్ రిజిస్టర్‌ను పరిశీలించి, రోజువారీగా వచ్చే రోగుల సంఖ్యపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అవుట్‌పేషెంట్ వార్డులో ఉన్న ఒక బాలుడితో మాట్లాడి, కుక్క కాటు టీకా కోసం వచ్చినట్లు తెలుసుకుని, టీకాలు అందుబాటులో ఉన్నాయా అని విచారించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఏ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారో, అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉందా అనే అంశాలపై ఆరా తీశారు. తనిఖీ సమయంలో మెడికల్ అధికారి అందుబాటులో లేకపోవడంతో కారణాలను ప్రశ్నించగా క్షేత్రస్థాయిలో పర్యటనలో ఉన్నట్లు సిబ్బంది తెలిపారు, వెంటనే మెడికల్ అధికారిని పిలిచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొంతమంది సిబ్బంది యూనిఫాం (ఆప్రాన్) ధరించకపోవడాన్ని గమనించి, విధి సమయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించారు. సిబ్బంది డిప్యూటేషన్‌పై



అధిక సంఖ్యలో విధులు నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తించి, దీనిపై సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. పదవ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలిస్తూ, ఇటీవల జరిగిన ఇంగ్లీష్ పరీక్షపై విద్యార్థులను అడిగి తెలుసుకుని, రాబోయే గణిత పరీక్షకు క్రమబద్ధంగా సిద్ధం కావాలని సూచించారు. ఉపాధ్యాయులు ముఖ్యమైన అంశాలపై దృష్టి సారించి, సులభ పాఠాలను పునరావృతం చేయిస్తూ విద్యార్థులను పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా అని తనిఖీ చేశారు. మెనూలో ఉన్న కొన్ని పదార్థాలు లేకపోవడంపై కారణాలు అడిగి తెలుసుకుని, వడ్డించిన ఆహారాన్ని తిని రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. వంటల్లో ఉప్పు అధికంగా ఉన్నట్లు గమనించి, సరిపడ మోతాదులో మాత్రమే వినియోగించాలని సూచించారు. విద్యార్థులకు పోషకాహారం అందించాలంటే మెనూ ప్రకారం అన్ని పదార్థాలు తప్పనిసరిగా వండాలని స్పష్టం చేశారు. స్టోర్ రూమ్‌ను పరిశీలించి నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, కూరగాయల నాణ్యతను తనిఖీ చేశారు. ఎండాకాలంలో కూరగాయలు త్వరగా పాడయ్యే అవకాశం ఉన్నందున తాజా, నాణ్యమైన కూరగాయలను మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. మెనూలో ఉన్న బీట్‌రూట్, పాలకూర అందుబాటులో లేకపోవడంపై ప్రశ్నించారు. కిచెన్ గార్డెన్ ఏర్పాటు గురించి విచారించి, ఆర్ ఓ ప్లాంట్ నుంచి వచ్చే వేస్ట్ వాటర్‌ను శుభ్రత పనులకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో ట్యాపుల లీకేజీ గమనించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ , ప్రభుత్వ విద్యాసంస్థలు మరియు ఆరోగ్య కేంద్రాలు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే ముఖ్య కేంద్రాలని తెలిపారు . విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం, పరిశుభ్ర వాతావరణం కల్పించడం అత్యవసరమని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు క్రమబద్ధంగా చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలని, ఉపాధ్యాయులు వారికి సమగ్ర మార్గదర్శనం అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రతి రోగికి సమయానుకూలంగా వైద్య సేవలు, ఔషధాలు అందుబాటులో ఉండేలా చూడాలని, టీకాలు మరియు అత్యవసర మందులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను వేగంగా ఉన్నత స్థాయి ఆసుపత్రులకు తరలించేలా అంబులెన్స్ సేవలు సిద్ధంగా ఉండాలని, రిఫరల్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. సిబ్బంది విధుల్లో క్రమశిక్షణ పాటిస్తూ యూనిఫాం నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయాలని, బాధ్యతాయుతంగా సేవలు అందించాలని హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన విద్యా, వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని, లోపాలు గుర్తించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మెడికల్ అధికారి ప్రియాంక, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర యజ్ఞంలా సీఎం కప్

**తెలంగాణ మట్టిలో మాణిక్యాలను గుర్తిస్తాం క్రీడా ప్రతిభను ప్రోత్సహిస్తాం**

**సీఎం కప్ రాష్ట్ర స్థాయి ముగింపు వేడుకల్లో క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) మార్చి 24 :** తెలంగాణ మట్టి లోని మాణిక్యాల క్రీడా ప్రతిభను సానపెట్టేందుకే సీఎం కపూర్ పోటీ నిర్వహించామని ఇది ఒక నిరంతర కార్యక్రమంలో గా కొనసాగిస్తామని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఈరోజు ఎల్బీ ఇండోర్ స్టేడియంలో రెండవ విడత సీఎం కప్ పోటీల ముగింపు ఉత్సవాలు రాష్ట్ర స్థాయి వివరాలు ఛాంపియన్షిప్ టీమ్లకు ప్రొసీల బహుకరణ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న మట్టిలో మాణిక్యాలను గుర్తించేందుకే రెండు విడతలుగా సీఎం క పోటీలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఒక నిరంతర ప్రక్రియ లాగా దీనిని ప్రతి సంవత్సరం కొనసాగిస్తామని తెలిపారు.క్రీడల్లో విజయం సాధించాలంటే కేవలం ప్రభుత్వ ప్రోత్సాహం మాత్రమే క్రీడాకారులకు కృషి పట్టుదల ఉండాలని అప్పుడు మాత్రమే క్రీడాకారులు చాంపియన్లుగా తీర్చిదిద్దబడతారని తెలిపారు.యువ క్రీడాకారులకు సైనా నెహ్వాల్ వంటి క్రీడాకారుల జీవితం స్ఫూర్తి కావాలని ఆయన అన్నారు.సీఎం క పోటీలో పాల్గొన్న క్రీడాకారుల ప్రతించి వారికిస్పోర్ట్స్ స్కూల్లో అకాడమీ లలో అవసరమైతే ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు.స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ క్రీడా ప్రతిభ గుర్తింపు కొరకే సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నామని, ఇది నిరంతరం జరిగే ప్రక్రియ లాగా ముందుకు వెళ్తామని తెలిపారు.క్రమశిక్షణ కలిగిన క్రీడాకారులను గుర్తించి వారిని ప్రోత్సహిస్తామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు, ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, సీఎం కప్ పోటీల విజయవంతంలో క్రీడా సంఘాల భాగస్వామ్యం ఎంతో ఉందని, ఎన్నో ప్రభుత్వ శాఖలు విభాగాలు సహకారం వల్లనే పోటీలు విజయవంతంగా కొనసాగాయని తెలిపారు.మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవి మాట్లాడుతూ, సీఎం క పోటీలలో దాదాపు 5 లక్షల 40 వేల మంది క్రీడాకారులు ఆన్లైన్లో నమోదు చేసుకోగా, వారి సంపూర్ణ సమాచారాన్ని క్రీడా అవసరాలకు అనుగుణంగా క్రోడీకరిస్తున్నామని తెలిపారు.

**ఓవరాల్ ఛాంపియన్ గా అదిలాబాద్**

గ్రామీణ మండల అసెంబ్లీ జిల్లా రాష్ట్రస్థాయి ఐదుఅంచల్లో కొనసాగిన ఈ పోటీల్లో అది ఉమ్మడి అదిలాబాద్ జిల్లా జట్టు ఓవరాల్ ఛాంపియన్ గా నిలబడగా, రెండో స్థానంలో రంగారెడ్డి జిల్లా మూడో స్థానంలో కరీంనగర్ జిల్లా నిలిచాయి.విజేతలకు మంత్రి వాకిటి శ్రీహరి స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి సైనా నెహ్వాల్ సోని బాలాదేవిలు ట్రోఫీలు అందజేశారు. సీఎం కప్ పోటీల విజయవంతంకి కృషిచేసిన వివిధ ప్రభుత్వ ప్రైవేటు సంస్థలకు స్పోర్ట్స్ అథారిటీ ఘనంగా సన్మానం చేసి జ్ఞాపికలను బహూకరించింది ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల డివైఎస్ఓ లు, క్రీడా సంఘాల ప్రతినిధులు స్పోర్ట్స్ అథారిటీ కోచులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లికి కృతజ్ఞతలు తెలిపిన నెరా రాష్ట్ర వ్యవస్థాపక కమిటీ

**జర్నలిస్టుల హక్కుల సాధనకు నిరంతర కృషి చేస్తానని ఎమ్మెల్సీ హామీ**

**హైదరాబాద్, మార్చి 24 (వార్త సంధ్య):** శాసనమండలిలో జర్నలిస్టుల సమస్యలను ప్రస్తావించిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావుకు న్యూస్ పేపర్స్ ఎడిటర్స్ రైట్స్ అసోసియేషన్ (నెరా) రాష్ట్ర వ్యవస్థాపక కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా భేటీ అయి ఆయనకు శాలువా కప్పి యూనియన్ మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల హక్కుల సాధన కోసం తన గొంతు వినిపిస్తానని హామీ ఇచ్చారు.

జర్నలిస్టుల సమస్యలపై సంబంధిత శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. మండలిలో జర్నలిస్టుల సమస్యల ప్రస్తావన ఈ నెల 18న శాసనమండలిలో సుమారు ఆరు నిమిషాల పాటు మాట్లాడిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు జర్నలిస్టుల వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా పలు కీలక అంశాలను ప్రస్తావించారు. సమాజానికి కళ్లుగా, చెవులుగా పనిచేసే జర్నలిస్టులకు తగిన గుర్తింపు లేకపోవడం, భద్రతా లోపాలు, ఆర్థిక అస్థిరత వంటి సమస్యలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. రోజంతా ప్రజా సమస్యలపై పనిచేసే జర్నలిస్టులు తక్కువ వేతనాలతో కుటుంబ పోషణలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా



ఫ్రీలాన్స్, చిన్న పత్రికలు మరియు వెబ్ మీడియా జర్నలిస్టులు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. సంక్షేమ చర్యలపై సూచనలు జర్నలిస్టులకు ఆరోగ్య బీమా పథకాలు అందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని, క్యాష్‌లెస్ వైద్యం అందుబాటులోకి తేవాలని సూచించారు. హౌసింగ్ సైట్లు, పెన్షన్, ప్రమాద బీమా వంటి సంక్షేమ పథకాలను విస్తరించాలని కోరారు. జర్నలిస్టులపై పెరుగుతున్న దాడుల నేపథ్యంలో భద్రత కోసం కఠిన చట్టాలు అవసరమని పేర్కొన్నారు. అక్రిడేషన్ వ్యవస్థలో ఫీల్డ్, డెస్క్ జర్నలిస్టులకు సమాన అవకాశాలు కల్పించాలని, గడువులను పొడిగించి అర్హులందరికీ న్యాయం చేయాలని సూచించారు. మహిళా జర్నలిస్టులకు 33 శాతం రిజర్వేషన్, డిజిటల్ మీడియా జర్నలిస్టులకు గుర్తింపు, రైల్వే--బస్సు పాస్ సౌకర్యాలు కల్పించాలని ప్రతిపాదించారు. జర్నలిస్టులు ప్రత్యేక మాన్యాలు కోరడం లేదని, కనీస భద్రత మరియు సంక్షేమం మాత్రమే ఆశిస్తున్నారని తెలిపారు.



**నెరా -- ఎమ్మెల్సీ మాట ముచ్చట**

మంగళవారం జరిగిన భేటీలో నెరా రాష్ట్ర అధ్యక్షుడు, ఓపెన్ ఫ్రేమ్ ఎడిటర్ కట్టా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి నరేందర్, ఉపాధ్యక్షుడు సెగ్గెం కిరణ్ కుమార్, కోశాధికారి ఎస్‌బిఎన్ చారి పాల్గొన్నారు. సుమారు 40 నిమిషాల పాటు జరిగిన సమావేశంలో జర్నలిస్టులు, పత్రిక ఎడిటర్లు ఎదుర్కొంటున్న వృత్తి సమస్యలు మరియు సంక్షేమ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. జర్నలిస్టుల సమస్యలపై సమగ్ర నివేదిక తయారు చేసి ఐఅండ్‌పీఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అందించాలని ఎమ్మెల్సీ సూచించారు. సమస్యల పరిష్కారానికి మంత్రి స్థాయిలో చర్చలు జరుగుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం నెరా రాష్ట్ర కమిటీ తరఫున ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావును శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ పోరాటం కొనసాగుతుందని నెరా ప్రతినిధులు తెలిపారు.

# కొత్తగూడెం జీఎం కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ నిరాహార దీక్ష

**కార్మిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్**

**కొత్తగూడెం/సింగరేణి ప్రతినిధి, వార్త సంధ్య :** గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మిక సమస్యల పరిష్కారం కోసం మంగళవారం కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష నిర్వహించారు. బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా దీక్షా శిబిరాన్ని ప్రారంభించి కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. కార్మిక హక్కులను కాపాడుకోవాలంటే కార్మికవర్గ పోరాటాలు తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ మరియు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అనేక పోరాటాల ద్వారా కార్మికులకు ఎన్నో హక్కులు సాధించాయని ఆయన గుర్తుచేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఏఐటీయూసీ గౌరవాధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అసెంబ్లీలో సింగరేణి కార్మికుల సొంత ఇళ్ల పథకం, మెడికల్ బోర్డు నిర్వహణ, మారుపేర్ల సమస్య, ప్రైవేటీకరణ వంటి అంశాలపై నిరంతరం పోరాడుతూ కార్మిక హక్కులను కాపాడుతున్నారని తెలిపారు. వీకేఓసీలో బొగ్గు తవ్వకాలను సింగరేణి యంత్రాలు మరియు సింగరేణి కార్మికులతోనే నిర్వహించాలని, వీకేసీహెచ్‌పి క్రషర్లను కూడా సింగరేణి కార్మికులతోనే నడపాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెం పీవీకే--5



ఇంక్లైన్ నుంచి సత్తుపల్లిలో దీర్ఘకాలంగా డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న జనరల్ అసిస్టెంట్లను సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్లుగా కన్వర్షన్ చేసి కొత్తగూడెం ఏరియాలో పోస్టింగ్ ఇవ్వాలని కోరారు. అలాగే జీకేఓసీ నుంచి సత్తుపల్లి వెళ్లిన ఉద్యోగులను తిరిగి వీకేసీఎంకు తీసుకురావాలని, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని కోరుతూ నిర్వహిస్తున్న నిరాహార దీక్షను ఆయన అభినందించారు. యాజమాన్యం మొండి వైఖరి కొనసాగితే కార్మిక పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దీక్ష అనంతరం కార్మికులు భారీ సంఖ్యలో జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కొత్తగూడెం ఏరియా జీఎం షాలెం రాజుకు అందజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, సహాయ కార్యదర్శి గట్టయ్య, వైస్ ప్రెసిడెంట్ కత్తెర్ల రాములు, ఆఫీస్ బేరర్లు సందబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, గుమ్మడి వీరయ్య, హీరాలాల్, బండారి మల్లయ్య, రాజేశ్వరరావు, కర్రు రమేష్, పిట్ కార్యదర్శులు భూక్యా రమేష్, మధుకృష్ణ, కమల్, ఎంఆర్‌కే ప్రసాద్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

RNI TGTEL/25/A5065
vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు

# మిగిలిపోయిన అన్నంతో చీజీ రైస్ బాల్స్ ఇలా చేస్తే ప్లేట్ ఖాళీ చేస్తార



వంటగదిలో మిగిలిపోయిన అన్నాన్ని వృథా చేయకుండా, రుచికరమైన చీజీ రైస్ బాల్స్‌గా మార్చే సులభమైన రెసిపీని తెలుసుకుందాం. ఈ వంటకం సాధారణ పదార్థాలతో తయారవుతుంది, సమయాన్ని ఆదా చేస్తుంది పిల్లల నుండి పెద్దల వరకు అందరికీ ఇష్టమైన స్నాక్‌గా నిలుస్తుంది. ఏడు సులభమైన స్టెప్స్ తో ఈ రెసిపీ తయారు చేయడం ఎంతో సులభం. అంతేకాదు ఆహార వృథాను తగ్గించడంలో కూడా ఇది సహాయపడుతుంది. ఈ రెసిపీని తయారు చేయడానికి మొదటగా వంటగదిలో మిగిలిపోయిన అన్నాన్ని సేకరించడం ముఖ్యం. ఇది సాదా అన్నం కావచ్చు లేదా కూరగాయలు కలిపిన అన్నం కావచ్చు. అన్నం కొంచెం పొడిగా ఉంటే, అది రైస్ బాల్స్ తయారీకి బాగా సరిపోతుంది. ఈ దశలో అన్నాన్ని ఒక పెద్ద గిన్నెలోకి తీసుకుని, దానిని చేతితో కొద్దిగా విరిచి మెత్తగా చేయాలి, తద్వారా ఇతర పదార్థాలతో కలపడం సులభమవుతుంది.

### రుచికరమైన పదార్థాలను జోడించడం

అన్నంలో రుచిని పెంచడానికి, సన్నగా తరిగిన ఉల్లిపాయలు, క్యారెట్, బీన్స్ లేదా ఇతర కూరగాయలను జోడించాలి. ఈ కూరగాయలు మిశ్రమానికి క్రంచీ టెక్స్చర్‌ను అందిస్తాయి. అలాగే, కొద్దిగా ఉప్పు, మిరియాల పొడి, మరియు గరం మసాలా వంటి సుగంధ ద్రవ్యాలు చల్లితే రుచి మరింత ఆకర్షణీయంగా మారుతుంది. ఈ దశలో అన్ని పదార్థాలను బాగా కలపడం ముఖ్యం, తద్వారా రుచి సమానంగా వ్యాపిస్తుంది.

### చీజ్‌తో రుచిని పెంచడం

ఈ రెసిపీకి ప్రత్యేక ఆకర్షణ చీజ్. మొజారెల్లా లేదా చెడ్డార్ చీజ్‌ను తురిమి అన్నం మిశ్రమంలో కలపాలి. చీజ్ రైస్ బాల్స్‌కు క్రీమీ టెక్స్చర్ మరియు రిచ్ రుచిని జోడిస్తుంది. చీజ్‌ను మిశ్రమంలో సమానంగా కలిపితే, బాల్స్ వేయించినప్పుడు లోపల మెత్తగా, బయట క్రిస్పీగా ఉంటాయి, ఇది స్నాక్‌ను మరింత ఆకర్షణీయంగా చేస్తుంది.

### మిశ్రమాన్ని బాల్స్ చుట్టడం

మిశ్రమం సిద్ధమైన తర్వాత, దానిని చిన్న చిన్న బాల్స్ గా చుట్టడం తదుపరి దశ. చేతులను కొద్దిగా నీటితో తడిచేసుకుంటే మిశ్రమం అంటుకోకుండా సులభంగా బాల్స్ గా చుట్టవచ్చు. బాల్స్ గా చిన్నగా ఉండేలా చూసుకోవాలి, తద్వారా అవి సమానంగా వేగుతాయి మరియు సర్వ్ చేయడానికి అనుకూలంగా ఉంటాయి. ఈ దశలో మిశ్రమాన్ని గట్టిగా నొక్కి ఆకారం ఇవ్వడం ముఖ్యం.

### బ్రెడ్‌క్రంబ్స్‌తో కోటింగ్ చేయడం

రైస్ బాల్స్‌ను క్రిస్పీగా మార్చడానికి, వాటిని బ్రెడ్‌క్రంబ్స్‌తో కోట్ చేయాలి. ముందుగా, బాల్స్ గా కొట్టిన గుడ్డు లేదా కార్న్‌ఫ్లోర్ మిశ్రమంలో ముంచి, ఆ తర్వాత బ్రెడ్‌క్రంబ్స్‌లో రోల్ చేయాలి. ఈ కోటింగ్ బంతులుగా గోల్డెన్ క్రస్ట్‌ను అందిస్తుంది మరియు వేయించినప్పుడు అదనపు క్రంచీనెస్‌ను జోడిస్తుంది.


### రైస్ బాల్స్‌ను వేయించడం

తయారుచేసిన రైస్ బాల్స్‌ను మీడియం వేడి నూనెలో లోతుగా వేయించాలి. నూనె చాలా వేడిగా ఉంటే బయట కాలిపోయే అవకాశం ఉంది, కాబట్టి వేడిని నియంత్రించడం ముఖ్యం. వీటిని జాగ్రత్తగా నూనెలో వేసి, అన్ని వైపులా గోల్డెన్ బ్రౌన్ రంగు వచ్చేవరకు వేయించాలి. వేగిన తర్వాత, వాటిని కాగితపు టవల్‌పై ఉంచి అదనపు నూనెను తొలగించాలి.

### సాస్‌తో సర్వ్ చేయడం

చీజీ రైస్ బాల్స్‌ను రుచికరమైన సాస్‌తో సర్వ్ చేయడం ఈ వంటకానికి అదనపు ఆకర్షణను జోడిస్తుంది. టమోటా కెచప్, మయోన్నైస్, లేదా స్పైసీ చట్నీ వంటి సాస్‌లు ఈ స్నాక్‌కు బాగా సరిపోతాయి. వేడిగా ఉన్న రైస్ బాల్స్‌ను సాస్‌తో ప్లేట్‌లో అందంగా అలంకరించి సాయంత్రం టీ సమయంలో లేదా పార్టీలలో సర్వ్ చేయవచ్చు, ఇది అందరినీ ఆకట్టుకుంటుంది.

# అవిసె గింజలు రోజూ తింటే ఆ వ్యాధి నయమవుతుందా వైద్యులు ఏమంటున్నారు



అవిసె గింజలు, ఆరోగ్య ప్రయోజనాలతో కూడిన సూపర్‌ఫుడ్‌గా పిలుస్తారు. ఇవి మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, ఫైబర్, లిగ్నాన్స్ వంటి పోషకాలతో నిండిన ఈ గింజలు గుండె ఆరోగ్యం నుండి మధుమేహ నియంత్రణ వరకు అనేక విధాలుగా ఉపయోగపడతాయి. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారికి ఈ గింజలు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అవిసె గింజల ఆరోగ్య ప్రయోజనాలను వాటిని ఆహారంలో ఎలా చేర్చుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.. అవిసె గింజలు మధుమేహం ఉన్నవారికి గొప్ప ఆహార ఎంపికగా పనిచేస్తాయి. ఈ గింజల్లోని అధిక ఫైబర్ కంటెంట్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఫైబర్ ఆహారంలోని చక్కెర శోషణను నెమ్మదిస్తుంది, దీనివల్ల రక్త గ్లూకోస్ స్థాయిలు అకస్మాత్తుగా పెరగవు. కొన్ని పరిశోధనల ప్రకారం, రోజూ 10 గ్రాముల అవిసె గింజల పొడిని తీసుకోవడం వల్ల టైప్-2 మధుమేహం ఉన్నవారిలో ఫాస్టింగ్ బ్లడ్ షుగర్ స్థాయిలు గణనీయంగా తగ్గుతాయి. ఈ గింజలు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో కూడా సహాయపడతాయి, ఇది మధుమేహ నిర్వహణలో కీలకం.

### గుండె ఆరోగ్యానికి మేలు

అవిసె గింజల్లో ఆల్ఫా-లినోలెనిక్ ఆమ్లం, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లం రూపంలో పుష్కలంగా ఉంటుంది, ఇది గుండె ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఈ గింజలు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. రోజూ అవిసె గింజలను తీసుకోవడం వల్ల రక్తపోటు తగ్గుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి, ముఖ్యంగా ప్రీ-డయాబెటిక్ రోగులలో సిస్టొలిక్ రక్తపోటు గణనీయంగా తగ్గుతుంది. ఈ గింజల్లోని లిగ్నాన్స్ మరియు ఫైబర్ గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి, ఇవి గుండె సంబంధిత సమస్యల నివారణకు సహజమైన మార్గంగా పనిచేస్తాయి.

### జీర్ణక్రియ బరువు నియంత్రణ

అవిసె గింజల్లో ద్రావణీయ మరియు ద్రావణీయం కాని ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది మరియు మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. ఈ ఫైబర్ ఆకలిని నియంత్రిస్తూ ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, ఇది బరువు నియంత్రణకు సహాయపడుతుంది. అధిక బరువు లేదా ఊబకాయం ఉన్నవారికి అవిసె గింజలు ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీర బరువు మరియు బాడీ మాస్ ఇండెక్స్ తగ్గుతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ గింజలు జీవక్రియను మెరుగుపరచడంతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తాయి.

### క్యాన్సర్ నివారణలో సహాయం

అవిసె గింజల్లో లిగ్నాన్స్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి, ఇవి క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్, పెద్దప్రేగు క్యాన్సర్ వంటి కొన్ని రకాల క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడంలో ఈ గింజలు సహాయపడతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. లిగ్నాన్స్ కణాల మరణాన్ని ప్రేరేపిస్తాయి మరియు గడ్డలకు రక్త సరఫరాను తగ్గిస్తాయి, ఇది క్యాన్సర్ వ్యాప్తిని నిరోధిస్తుంది. అవిసె గింజలను రోజూ తీసుకోవడం వల్ల క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించే కీమోథెరపీ మందుల సామర్థ్యాన్ని కూడా పెంచుతుంది.

### చర్మం జుట్టు ఆరోగ్యం

అవిసె గింజల్లోని ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు మరియు యాంటీఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఈ గింజలు చర్మంలో తేమను నిలుపుకోవడం, చర్మం యొక్క ఒరిగిపోవడం మరియు సున్నితత్వాన్ని తగ్గించడం వంటి ప్రయోజనాలను అందిస్తాయి. అవిసె గింజలను ఆహారంలో చేర్చుకోవడం వల్ల గాయాలు త్వరగా నయం అవుతాయి మరియు చర్మం సహజమైన గ్లోను పొందుతుంది. అదే విధంగా, ఈ గింజల్లోని పోషకాలు జుట్టు ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి, జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి మరియు జుట్టును బలంగా మారుస్తాయి.

### ఎలా తీసుకోవాలి?

అవిసె గింజల పూర్తి ప్రయోజనాలను పొందడానికి, వాటిని సరైన రూపంలో తీసుకోవడం ముఖ్యం. మొత్తం గింజలు జీర్ణం కావడం కష్టం కాబట్టి, వాటిని పొడి చేసి తీసుకోవడం ఉత్తమం. ఈ పొడిని స్మూతీలు, పెరుగు, సలాడ్‌లు లేదా చపాతీ పిండిలో కలిపి తీసుకోవచ్చు. రోజుకు 1-2 టీస్పూన్ల అవిసె గింజల పొడి తీసుకోవడం సురక్షితం మరియు ప్రయోజనకరం. అయితే, మధుమేహ మందులు తీసుకునే వారు లేదా రక్తపోటు సమస్యలు ఉన్నవారు ఈ గింజలను ఆహారంలో చేర్చే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది, ఎందుకంటే అవిసె గింజలు కొన్ని మందులతో సంకర్షణ చెందవచ్చు

# మామిడి పండు తొక్కలో షాకింగ్ బెనిఫిట్స్ దీంతో ఏమేం చేయొచ్చో తెలిస్తే ఇంకెప్పుడూ పడేయరు



వేసవిలో దొరికే మ్యాజికల్ ఫ్రూట్ ఏది అంటే మామిడి పళ్లే అంటారు. రుచికి రుచి ఆరోగ్యానికి ఆరోగ్యం ఇవ్వడమే కాకుండా దీని వల్ల ఇంకా ఎన్నో ప్రయోజనాలున్నాయి. మామిడి పండు తినేసి తొక్కను పడేస్తుంటాం. కానీ, తొక్కతో కూడా కొన్ని రుచికరమైన రెసిపీలను తయారు చేయొచ్చు. దీని రుచి పండు రేంజ్ కు ఏమాత్రం తీసిపోదు. అవేంటో చూద్దాం.. మామిడి సీజన్‌లో మనం ఎక్కువగా పండు గుజ్జును ఆస్వాదిస్తాం, కానీ తొక్కలను విసిరేస్తాం. అయితే, ఈ మామిడి తొక్కలతో రుచికరమైన సృజనాత్మక వంటకాలను తయారు చేయడానికి ఏడు సులభమైన రెసిపీలను పరిచయం చేస్తుంది. చట్నీలు, జామ్‌లు, రిఫ్రెషింగ్ డ్రింక్స్ మరియు స్వీట్‌ల వరకు, ఈ రెసిపీలు వంటగదిలో సమయాన్ని ఆదా చేస్తూ కొత్త రుచులను అందిస్తాయి. ఈ వంటకాలు సాధారణ పదార్థాలతో తయారవుతాయి, ఆరోగ్యానికి మేలు చేస్తాయి ఆహార వృథాను తగ్గిస్తాయి.

### మామిడి తొక్క చట్నీ

మామిడి తొక్కలతో స్పైసీ చట్నీ తయారు చేయడం ఒక అద్భుతమైన ఆలోచన. తొక్కలను చిన్న ముక్కలుగా కట్ చేసి, వెల్లుల్లి, ఆవాలు, ఎండుమిర్చి, కొద్దిగా చక్కెరతో కలిపి వేడి నూనెలో వేయించితే రుచికరమైన చట్నీ సిద్ధమవుతుంది. ఈ చట్నీ అన్నం, ఇడ్లీ, దోసెలతో సర్వింగ్ చేయడానికి అనువైనది మరియు తొక్కల్లోని ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది.

### మామిడి తొక్క జామ్

మామిడి తొక్కలను ఉపయోగించి తీపి జామ్ తయారు చేయడం మరొక సులభమైన రెసిపీ. తొక్కలను బాగా కడిగి, మెత్తగా గ్రైండ్ చేసి, చక్కెర, నిమ్మరసంతో కలిపి మందమైన అంటున ఉడికించాలి. ఈ జామ్ రొట్టె, చపాతీ లేదా టోస్ట్‌పై స్ప్రెడ్ చేసి ఆస్వాదించవచ్చు. ఇది తొక్కల్లోని విటమిన్ సి యాంటీఆక్సిడెంట్లను సంరక్షిస్తూ రుచిని అందిస్తుంది.

### మామిడి తొక్క టీ

మామిడి తొక్కలతో రిఫ్రెషింగ్ టీ తయారు చేయడం ఆరోగ్యానికి మేలు చేసే ఆలోచన. తొక్కలను ఎండబెట్టి, మెత్తగా పొడి చేసి, వేడి నీటిలో వేసి కాసేపు ఉడకనివ్వాలి. ఈ టీకి కొద్దిగా తేనె లేదా చక్కెర జోడించి సిప్ చేయవచ్చు. ఈ హెర్బల్ టీ శరీరంలోని విష పదార్థాలను తొలగించడంలో సహాయపడుతుంది మరియు రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

### మామిడి తొక్క పచ్చడి

మామిడి తొక్కలతో సాంప్రదాయ పచ్చళ్లు తయారు చేయడం ఆహార ప్రియులకు అద్భుతమైన ఎంపిక. తొక్కలను చిన్న ముక్కలుగా కట్ చేసి, ఆవాలు పొడి, ఉప్పు, మిరప పొడి, నూనెతో కలిపి కొన్ని రోజులు ఎండలో ఉంచితే రుచికరమైన అచార్ సిద్ధమవుతుంది. ఈ అచార్ భోజనానికి అదనపు రుచిని జోడిస్తుంది మరియు ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది.

### మామిడి తొక్క స్మూతీ

మామిడి తొక్కలతో ఆరోగ్యకరమైన స్మూతీ తయారు చేయడం సులభమైన రిఫ్రెషింగ్ రెసిపీ. తొక్కలను బాగా కడిగి, పెరుగు, తేనె, మరియు ఇతర పండ్లతో కలిపి బ్లెండ్ చేయాలి. ఈ స్మూతీ విటమిన్లు మరియు ఫైబర్‌తో నిండి ఉంటుంది, ఉదయం లేదా సాయంత్రం స్నాక్‌గా ఆదర్శంగా ఉంటుంది.

### మామిడి తొక్క క్యాండీ

మామిడి తొక్కలతో తీపి క్యాండీ తయారు చేయడం పిల్లలు మరియు పెద్దలకు ఇష్టమైన ట్రీట్. తొక్కలను సన్నగా కట్ చేసి, చక్కెర సిరప్‌లో ఉడికించి, ఎండబెట్టాలి. ఈ క్యాండీ సహజమైన తీపిని అందిస్తుంది మరియు ఆరోగ్యకరమైన స్నాక్‌గా ఉపయోగపడుతుంది.

# ఇవి మీ ఇంట్లో ఉంటే అదృష్టం మీ వెంటే ఇక తిరుగులేదు డబ్బే డబ్బు

ఇంట్లో చేపల్ని పెంచే అలవాటు చాలా మందిలో ఉంటుంది. ముఖ్యంగా అక్వేరియంలో రంగు రంగుల చేపలు ఉండటం చూడటానికి బాగుంటుంది. కానీ కొన్ని ప్రత్యేకమైన చేపలు ఉంటే అదృష్టం కూడా కలిసివస్తుందని వాస్తు నిపుణులు చెబుతున్నారు. ఇప్పుడు వాటి గురించి తెలుసుకుందాం. డ్రాగన్ ఫిష్ ఇంట్లో పెంచితే మంచి ఫలితాలు వస్తాయని నమ్మకం ఉంది. వాస్తు ప్రకారం ఈ చేప సంపదను ఆకర్షిస్తుందని చెబుతారు. దాంతో పాటు ఇంట్లో శ్రేయస్సు పెరుగుతుంది. గోల్డ్ ఫిష్ ఉండటం వల్ల ఇంట్లో ప్రశాంతత వస్తుంది. అదృష్టం కూడా కలుగుతుంది. దీని వల్ల ధనసంపత్తి పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు రావు అని కూడా అంటున్నారు. బ్లాక్ మూర్ గోల్డ్ ఫిష్.. ఇది ఇంట్లో ఉన్నప్పుడు పాజిటివ్ ఎనర్జీ పెరుగుతుంది. చెడు దృష్టి ప్రభావం తగ్గుతుంది. ప్రశాంతతతో పాటు ఇంట్లో మంచి వాతావరణం ఏర్పడుతుంది. అదృష్టం కలగడం సహజమే అని అంటున్నారు. కోయ్ ఫిష్ ఇంట్లో పెంచితే అదృష్టం వస్తుందని నమ్మకం ఉంది. ఇది పాజిటివ్ శక్తిని తీసుకురాగలదు. ఈ చేప ధన లాభానికి తోడ్పడుతుంది. ఇల్లు ఆనందంగా మారుతుంది. ఫ్లవర్ హార్న్ ఫిష్.. ఈ చేపల్ని ఇంట్లో పెంచితే అదృష్టం చేకూరుతుంది. ఫెంగ్ షుయ్ లో కూడా ఈ చేపలను మంచి సంకేతంగా చెబుతారు. ఇది ఇంటికి శాంతిని తీసుకురాగలదు. మొల్లిస్ చేపలు.. నలుపు రంగు లేదా సిల్వర్ రంగులో ఉండే మొల్లిస్ చేపలు ఇంట్లో ఉన్నప్పుడు సానుకూల శక్తి చుట్టూ వ్యాపిస్తుంది. ఇంట్లో నిండుగా శుభ వాతావరణం ఏర్పడుతుంది. ఆర్థిక సమస్యలు తగ్గుతాయని చెబుతారు. ఏంజెల్ చేపలు ఇంట్లో ఉంటే మంచి అందం వస్తుంది. ఇంకా ప్రశాంతంగా అనిపిస్తుంది. అదృష్టం కూడా వస్తుందంటారు. వీటిని ఇంట్లో ఉంచితే వాతావరణం కూడా కూల్‌గా ఉంటుందట. బెట్టా ఫిష్ చాలా అందంగా కనిపిస్తాయి. ఈ చేప ధైర్యానికి ప్రతీకగా చెప్పబడుతుంది. ఇంట్లో ఉండటం వల్ల ధైర్యంగా ఉండే శక్తి పెరుగుతుంది. అదృష్టం



కూడా వెంట పడుతుంది. సానుకూలత చుట్టూ ఏర్పడుతుంది. ఇలాంటి చేపలను ఇంట్లో పెంచితే మనసుకు శాంతి, డబ్బు లాభం, అదృష్టం కలుగుతాయని చాలా మంది నమ్ముతారు. కానీ వాటిని బాగా చూసుకోవాలి. వాటికి కావలసిన శుభ్రత, తిండి పెట్టాలి. అప్పుడే ఆ మంచి ఫలితాలు నిజంగా వస్తాయి.

# ఈ పండ్లు చిన్నగున్నా మీ చర్మాన్ని మాత్రం యవ్వనంగా ఉంచుతాయి



వేసవి కాలంలో చర్మం బాగా ప్రభావితమవుతుంది. ఎక్కువ ఉష్ణోగ్రతల వల్ల చర్మం పొడిబారిపోయి మంట వస్తుంది. కానీ సరైన ఆహారం తీసుకుంటే చర్మాన్ని చల్లబరచుకోవచ్చు. వేసవిలో శరీరం హైడ్రేట్ గా ఉండటం చాలా అవసరం. అలాంటి తేమ ఉండే ఆహారాలు తీసుకుంటే చర్మం మెరిసిపోతుంది. ఎండకు తట్టుకోగల శక్తి కూడా పెరుగుతుంది. పుచ్చకాయ వేసవిలో అత్యంత ముఖ్యమైన పండు. ఇది శరీరానికి తేమను అందిస్తుంది. ఇందులో విటమిన్-ఎ, బి, సి ఉంటాయి. ఇవి చర్మాన్ని తాజాగా ఉంచుతాయి. వేసవిలో ఎక్కువ చెమట వస్తుంది. అప్పుడు ఈ పండు తినడం వల్ల శరీరంలోని నీరు తగ్గకుండా ఉంటుంది. చర్మం పొడిబారకుండా ఉండి ఆరోగ్యంగా కనిపిస్తుంది. టమాటోలో లైకోపీన్ అనే ముఖ్యమైన పదార్థం ఉంటుంది. ఇది చర్మాన్ని ఎండ నుంచి రక్షించడంలో సహాయపడుతుంది. రోజూ టమాటోను ఆహారంలో భాగంగా తీసుకుంటే చర్మం మెరుస్తూ ఉంటుంది. బయట తిరిగే వారు దీన్ని తప్పకుండా తీసుకోవాలి. ఇది సహజమైన సన్ స్క్రీన్ లా పని చేస్తుంది. పెరుగు తినడం వల్ల కడుపు శుద్ధి అవుతుంది. ఇందులో ఉండే ప్రోబయోటిక్స్ వల్ల గట్ కి మేలు కలుగుతుంది. ఇది శరీరంపై మంచి ప్రభావం చూపుతుంది. కడుపు శుద్ధి అవడం వల్ల చర్మం మీద కూడా ప్రకాశం కనిపిస్తుంది. వేసవిలో రోజూ పెరుగు తినడం వల్ల శరీరం చల్లగా ఉండి చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. బెర్రీ పండ్లలో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ అనే హానికర పదార్థాలను తగ్గిస్తాయి. చర్మాన్ని లోపల నుంచి రక్షిస్తాయి. ఇంకా ఈ పండ్ల వల్ల చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. కొల్లాజెన్ పెరగడం వల్ల చర్మం గట్టిగా మెరుస్తూ ఉంటుంది. యవ్వనంగా కనిపించడానికి బెర్రీలు సహాయపడతాయి. దోసకాయ తినడం వల్ల శరీరం చల్లబడుతుంది. ఇందులో సిలికా అనే పదార్థం ఉంటుంది. ఇది చర్మాన్ని మృదువుగా ఉంచుతుంది. వేసవిలో చర్మం మంటగా అనిపించొచ్చు. అలాంటి సమయంలో దోసకాయ తినడం వల్ల చర్మం ప్రకాశవంతంగా ఉంటుంది. ఇది శరీరానికి సహజ చల్లదనం ఇచ్చే ఆహారం. వేసవిలో సరైన ఆహారంతో పాటు శుద్ధమైన నీరు తాగడం కూడా అవసరం. ఎండలో ఎక్కువ సమయం గడపడం తగ్గించాలి. తేమ ఉండే ఆహారాలు, తాజా పండ్లు, కూరగాయలు తినాలి. ఇవి చర్మాన్ని లోపల నుంచి బలంగా ఉంచుతాయి.

# అందగత్తెల ఆనందం కోసం అదిరిపోయే లుక్ కొత్తరూపు దిద్దుకున్న చారిత్రక నిర్మాణాలు



మిస్ వరల్డ్ పోటీలకు తొలిసారి తెలంగాణ ఆతిథ్య మిస్తుంది.. ఇప్పటికే హైదరాబాద్ చేరుకున్న విశ్వ వ్యాప్త అందగత్తెలు తెలంగాణలోని వివిధ ప్రసిద్ధ పర్యాటక ప్రదేశాలు, పుణ్యక్షేత్రాలను సందర్శించనున్నారు.. రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన యునెస్కో గుర్తింపుపొందిన నిర్మాణం రామప్ప, వేయి స్తంభాలగుడి ఖిలా వరంగల్ సందర్శనకు వస్తుండడంతో అక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.. ఆ చారిత్రక నిర్మాణాలను చూసి సుందరీమణులు వావ్ అనిపించేలా కొత్త రూపుదిద్దుకున్నాయి.. విద్యుత్ దీపాల కాంతులతో వెలిగిపోతున్నాయి.. అందగత్తలను మించిన అందంతో మురిసిపోతున్న ఆ చారిత్రక నిర్మాణాలు ఎలా దగదగలాడుతున్నాయో ఓ లుక్కేయండి మిస్ వరల్డ్ పోటీలకు తొలిసారి తెలంగాణ గడ్డ వేదిక అయింది.. హైదరాబాద్ మహానగరం ఇప్పటికే విశ్వసుందరులను అబ్బురపరిచేలా కొత్త రూపుదిద్దుతుంది..ఆతిధ్యం అదరహో అనిపించింది.. ఇక ఆ సుందరిమణులు తెలంగాణ లోని ప్రసిద్ధ పర్యాటక ప్రదేశాలు, పుణ్యక్షేత్రాల సందర్శనకు రూట్ మ్యాప్ రెడీ అవ్వడంతో అక్కడ చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి సుందరీమణుల రాక కోసం సర్వం సిద్ధమైంది..14 వ తేదీన 116 దేశాలకు చెందిన అందబామలు ఓరుగల్లు కు రాబోతున్నారు.. కాకతీయ వాసరత్వ సంపద వేయి స్తంభాలగుడి, రామప్ప, కిలా వరంగల్ పర్యాటక ప్రదేశాలను సందర్శిస్తారు..

### వేసవిలో పూల్ మఖానాని ఇలా తింటే బోలెడన్నీ బెనిఫిట్స్..!

వారికి ఘనస్వాగతం పలికి అబ్బురపోయేలా ఏర్పాట్లు చేస్తున్నారు..భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి.. ఖిలా వరంగల్ కోట, రామప్ప, వేయి స్తంభాలగుడి విద్యుత్ దీపాల కాంతులతో వెలిగి పోతున్నాయి.. ఖిలా వరంగల్ కోట లో సౌండ్స్ అండ్ లైటింగ్ షో ఏర్పాటు చేశారు. 116 దేశాలకు చెందిన అందమైనబామలు ప్రత్యేక వాహనాలలో 14 వ తేదీ సాయంత్రం హనుమకొండ కు చేరుకుంటారు..హనుమకొండ హరిత కాకతీయ హెూటల్ లో కొంతసేపు విశ్రాంతి తీసుకొని అక్కడి సాయంత్రం 5 గంటలకు రెండు బృందాలుగా విడిపోతారు.. ఒక గ్రూప్ యూనిస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం సందర్శకు వెళ్తుంది.. మరో గ్రూప్ వేయి స్తంభాల గుడి, ఖిలా వరంగల్ కోట సందర్శిస్తారు.. సుందరిమణులు సందర్శించిన పర్యాటక ప్రదేశాలన్నీ ఇప్పుడు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి.. ప్రత్యేక మెనూ తో వంటకాలను రెడీ చేస్తున్నారు.. మరోవైపు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు..

# షుగర్ ఉన్నవారు రోజూ కొబ్బరి నీళ్లు తాగితే ఏమౌతుందో తెలుసా



కొబ్బరి నీళ్లు శరీరానికి శక్తిని అందించే ప్రకృతిసిద్ధమైన డ్రింక్. ఇందులో పొటాషియం, మెగ్నీషియం, ఎలక్ట్రోలైట్స్, కరిగే ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో సహాయపడతాయి. వేసవి కాలంలో లేదా శ్రమ ఎక్కువగా చేసినప్పుడు కొబ్బరి నీళ్లు తాగితే శరీరానికి ఉత్సాహం లభిస్తుంది. అయితే మధుమేహం ఉన్నవారికి ఇది పూర్తిగా మంచిదా..? అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. కొబ్బరి నీళ్లలో సహజంగా ఉండే ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి చక్కెర పదార్థాల ప్రభావం మీద శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంటుంది. ఎందుకంటే కొబ్బరి నీళ్లు తాగిన కొద్దిసేపటికే రక్తంలో చక్కెర స్థాయి కొంత మేర పెరిగే అవకాశం ఉంటుంది. కొబ్బరి నీటిలో తక్కువ కేలరీలు ఉన్నా.. ఒక్క కప్పు అంటే సుమారుగా 240 మిల్లీలీటర్లలో 6 నుంచి 7 గ్రాముల వరకు సహజ చక్కెరలు ఉండే అవకాశం ఉంటుంది. అయితే దీని గ్లైసెమిక్ సూచిక తక్కువగా ఉంటుంది. అంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిని వేగంగా కాకుండా.. తక్కువ వేగంతో పెంచుతుంది. ఇదే కారణంగా కొబ్బరి నీటిని మితంగా తీసుకుంటే మధుమేహం ఉన్నవారికి పెద్ద హానీ కలగదు. మధుమేహం ఉన్నవారు కొబ్బరి నీళ్లను పూర్తిగా మానుకోవాల్సిన అవసరం లేదు. కానీ మితంగా తీసుకోవడం ముఖ్యం. ముఖ్యంగా వ్యాయామం చేసిన తర్వాత లేదా శరీరం నీటిని కోల్పోయినప్పుడు కొబ్బరి నీళ్లను తీసుకుంటే అది శక్తిని అందించడంలో సహాయపడుతుంది. అలాగే ఇందులో ఉండే పొటాషియం రక్తపోటు నియంత్రణలో సహాయపడుతుంది. దీనివల్ల హృదయ ఆరోగ్యానికి కూడా ఇది మేలు చేస్తుంది. యాంటీఆక్సిడెంట్లు ఉండటం వల్ల శరీరంలో ఉన్న హానికరమైన మూలకాలను తొలగించడంలో ఇది సహకరిస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా ఉపయోగపడుతుంది. కానీ మధుమేహం ఉన్నవారు దీన్ని రోజూ అధిక పరిమాణంలో తీసుకుంటే మాత్రం రక్తంలో గ్లూకోజ్ స్థాయి పెరిగే ప్రమాదం ఉంది. అందుకే దీనిని నియంత్రిత పరిమాణంలో అవసరమైన సందర్భాల్లో మాత్రమే తీసుకోవాలి. కొబ్బరి నీళ్లు ఆరోగ్యానికి మంచివే.. అయితే మధుమేహం ఉన్నవారు దీన్ని తీసుకునేటప్పుడు ఆలోచించి, మితంగా, శరీర పరిస్థితులను గమనిస్తూ తీసుకుంటే మంచిది

# భారీగా తగ్గిన బంగారం ధరలు

## భయపడి అమ్మేసుకుంటున్న పెట్టుబడిదారులు..

పశ్చిమాసియాలో కమ్ముకున్న యుద్ధ మేఘాలతో పసిడి ధరలు కుప్పకూలుతున్నాయి. ట్రంప్ యుద్ధంపై ప్రకటించిన 5 రోజుల విరామం పెట్టుబడిదారులను డాలర్ వైపు మళ్లించింది. దీంతో బంగారం ధరలు మళ్లీ నేల చూపులు చూస్తున్నాయి. స్టాక్ మార్కెట్ నష్టాలను పూడ్చుకోవడానికి ఇన్వెస్టర్లు బంగారాన్ని అమ్మేయడం కూడా పసిడి ర్యాలీకి బ్రేక్ వేస్తోంది. గత కొంత కాలంగా ర్యాలీ చేసిన బంగారం ధరలు గత వారం నుంచి తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. గత రికార్డులను బద్దలు కొడుతూ ధరలు పాతాళానికి పడిపోతున్నాయి. నేడు కూడా బంగారం ధరలు భారీగా పడిపోయాయి.మార్చి 24, మంగళవారం దేశంలో బంగారం ధరలను పరిశీలిస్తే..24 క్యారట్ల గ్రాము ధర రూ.294 తగ్గి రూ.14,035 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.270 తగ్గి రూ.12,865 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 18 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.221 తగ్గి రూ.10,526 వద్ద ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ. 29,400 తగ్గి రూ.14,03,500 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 22 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.27,000 తగ్గి రూ. 12,86,500 వద్ద ట్రేడ్ అవుతోంది. 18 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.22,100 తగ్గి రూ.10,52,600 వద్ద ట్రేడ్ అవుతోంది.హైదరాబాద్ నగరంలో నేడు బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.2,940 తగ్గి రూ.1,40,350 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.2,700 తగ్గి రూ.1,28,650 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.2,210 తగ్గి రూ.1,05,260 గా నమోదైంది.విజయవాడ నగరంలో బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.2,940 తగ్గి రూ.1,40,350 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.2,700 తగ్గి రూ.1,28,650 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.2,210 తగ్గి రూ.1,05,260 గా నమోదైంది.చెన్నైలో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,41,820 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,30,000 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,08,200 గా నమోదైంది.కుప్పకూలిన బంగారం, వెండి ధరలు .. గంటల వ్యవధిలో 2 ట్రిలియన్ డాలర్లు ఆవిరి.. కారణం ఏంటంటే..కుప్పకూలిన బంగారం, వెండి ధరలు .. గంటల వ్యవధిలో 2 ట్రిలియన్ డాలర్లు ఆవిరి.. కారణం ఏంటంటే..ముంబై నగరంలో నేడు బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.2,940 తగ్గి రూ.1,40,350 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.2,700 తగ్గి రూ.1,28,650 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.2,210 తగ్గి రూ.1,05,260 గా నమోదైంది.ఇక ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,40,500 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,28,800 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,05,410 గా నమోదైంది.ఇక అహమ్మదాబాద్ లో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,40,400 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల ధర రూ.1,28,700 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,05,310 గా నమోదైంది.మీ ఏరియాలో బంగారం ధరలు తెలుసుకోవాలనుకుంటే ఈ లింక్ మీద క్లిక్ చేసి



తెలుసుకోవచ్చుబెంగళూరు నగరంలో బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.2,940 తగ్గి రూ.1,40,350 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.2,700 తగ్గి రూ.1,28,650 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.2,210 తగ్గి రూ.1,05,260 గా నమోదైంది.కలకత్తా నగరంలో ధరలను ఓ సారి పరిశీలిస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.2,940 తగ్గి రూ.1,40,350 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.2,700 తగ్గి రూ.1,28,650 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.2,210 తగ్గి రూ.1,05,260 గా నమోదైంది.విశాఖ నగరంలో బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.2,940 తగ్గి రూ.1,40,350 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.2,700 తగ్గి రూ.1,28,650 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.2,210 తగ్గి రూ.1,05,260 గా నమోదైంది.డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి.

# వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వకపోవడంతో చిన్నారి మృతి



## కంపెనీకి రూ. 210.51 కోట్ల పెనాల్టీ విధించిన కోర్టు

ఒహియోలోని హామిల్టన్ కౌంటీలో వెలువడిన ఓ తీర్పు కార్పొరేట్ ప్రపంచంలో మానవతా దృక్పథం ఎంత ముఖ్యమో చాటిచెబుతోంది. ఈ విషాదకర ఘటన 2021 ఫిబ్రవరిలో ప్రారంభమైంది. అప్పట్లో టోటల్ క్వాలిటీ లాజిస్టిక్స్ సంస్థలో పనిచేస్తున్న చెల్సియా వాల్ష్ అనే మహిళా ఉద్యోగిని తన గర్భధారణ సమయంలో తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొన్నారు. ఆమెకు ఉన్న అధిక ప్రమాదం దృష్ట్యా, ముందస్తు ప్రసవాన్ని నివారించడానికి వైద్యులు ఆమెకు ఒక ప్రత్యేక శస్త్రచికిత్స నిర్వహించారు. అనంతరం ఆమె శారీరక శ్రమ చేయకూడదని, ఖచ్చితమైన బెడ్ రెస్ట్ తీసుకుంటూ ఇంటి నుండే పని చేసుకోవాలని వైద్యులు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.తమ బిడ్డను కాపాడుకోవాలనే ఆశతో వాల్ష్ ఫిబ్రవరి 15న తన కంపెనీకి రిమోట్ వర్క్ అభ్యర్థనను పంపారు. అయితే, 6 బిలియన్ డాలర్ల వార్షిక ఆదాయం ఉన్న ఇలాంటి పెద్ద సంస్థ ఆమె విన్నపాన్ని తోసిపుచ్చింది. ఆమెకు ఇంటి నుండి పని చేసే అవకాశం ఇవ్వడానికి నిరాకరిస్తూ.. ఆఫీసుకే వచ్చి పనిచేయాలని లేదా జీతం లేని సెలవుపై వెళ్లాలని షరతు విధించింది. ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య బీమాను కోల్పోతామనే భయంతో, వాల్ష్ తన ప్రాణాలను, బిడ్డ ఆరోగ్యాన్ని పణంగా పెట్టి, వైద్యుల సలహాకు విరుద్ధంగా మూడు రోజుల పాటు ఆఫీసుకి వెళ్లి పనులు నిర్వహించారు.కంపెనీ చివరకు ఫిబ్రవరి 24న ఆమె ఇంటి నుండి పని చేయడానికి అనుమతి ఇచ్చింది. కానీ దురదృష్టవశాత్తు, అదే రోజు ఆమెకు నెలలు నిండకముందే ప్రసవ వేదన మొదలైంది. కేవలం 21 వారాల ప్రాయంలోనే ఆమె కుమార్తె మ్యాగ్నోలియా జన్మించింది. ఆ పసికందు పుట్టినప్పుడు శ్వాస తీసుకుంటూ, కదలికలు ప్రదర్శించినప్పటికీ, కేవలం 90 నిమిషాల తర్వాత తన తల్లి గుండెపైనే ప్రాణాలు విడిచింది. ఈ హృదయ విదారక ఘటనకు కంపెనీ మొండితనం మరియు సహేతుకమైన వైద్య అభ్యర్థనను తిరస్కరించడమే ప్రధాన కారణమని జ్యూరీ నిర్ధారించింది. జీతం కంటే అదే ముఖ్యం.. ఐటీ రంగంలో మారుతున్న ట్రెండ్..!ఈ కేసు విచారణలో సాక్ష్యాధారాలను పరిశీలించిన జ్యూరీ, కంపెనీ నిర్లక్ష్యం వల్లనే ఒక పసిపాప ప్రాణం పోయిందని భావించింది. అందుకే తొలుత 25 మిలియన్ డాలర్ల నష్టపరిహారాన్ని ప్రకటించి, అందులో 90 శాతం తప్పు కంపెనీదేనని తేల్చి, చివరికి 22.5 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 210.51 కోట్లు) భారీ జరిమానా విధించింది. కంపెనీ ప్రతినిధులు ఈ తీర్పుతో ఏకీభవించడం లేదని, పైకోర్టుకు వెళ్తామని చెబుతున్నప్పటికీ, ఒక గర్భిణి పట్ల వారు వ్యవహరించిన తీరుపై ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఒక చిన్నారి ప్రాణం పోవడానికి కారణమైన ఈ ఘటన, ఉద్యోగుల ఆరోగ్య హక్కుల పట్ల కంపెనీలు ఎంత బాధ్యతగా ఉండాలో గుర్తుచేస్తోంది.

# అప్లై చేయకుండానే మీ పీఎఫ్ డబ్బులు నేరుగా మీ అకౌంట్లోకి




భారతదేశంలోని కోట్ల మంది ఉద్యోగుల సామాజిక భద్రత, పదవీ విరమణ పొదుపు వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం ' 3.0' పేరుతో ఒక భారీ డిజిటల్ సంస్కరణకు శ్రీకారం చుట్టింది. దశాబ్దాలుగా ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ అంటే కేవలం పదవీ విరమణ తర్వాత వచ్చే నిధిగానే కాకుండా, దానిని పొందడానికి పడే ఇబ్బందులు, పత్రాల పని, యజమానుల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉన్న వ్యవస్థగా ముద్ర పడింది. అయితే, ఈ కొత్త అప్‌డేట్ ద్వారా పీఎఫ్ ఖాతాను ఒక ఆధునిక బ్యాంకింగ్ ఖాతా వలె అత్యంత సులభంగా నిర్వహించుకునే అవకాశం కలగనుంది. 3.0లో అత్యంత కీలకమైన అంశం 'ఆటో-సెటిల్‌మెంట్' వ్యవస్థ. గతంలో ఒక ఉద్యోగి తన పీఎఫ్ డబ్బును విత్‌డ్రా చేసుకోవాలంటే మాన్యువల్ తనిఖీలు, యజమాని ధృవీకరణలు తప్పనిసరిగా ఉండేవి. దీనివల్ల క్లెయిమ్ సెటిల్ కావడానికి వారాలు, కొన్నిసార్లు నెలల సమయం పట్టేది. కానీ ప్రతిపాదిత కొత్త ప్లాట్‌ఫారమ్ ఆధార్ ఆధారిత ధృవీకరణ, డిజిటల్‌పై ఆధారపడి పనిచేస్తుంది. దీనివల్ల అర్హత ఉన్న క్లెయిమ్‌లు ఎటువంటి మానవ జోక్యం లేకుండా.. కేవలం కొన్ని గంటల్లోనే లేదా అతి తక్కువ రోజుల్లోనే నేరుగా ఉద్యోగి ఖాతాలోకి చేరతాయి.ఈ సంస్కరణల్లో మరో ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. పీఎఫ్ డబ్బును యాక్సెస్ చేసే విధానం. భవిష్యత్తులో ఉద్యోగులు తమ పీఎఫ్ నిధిలోని కొంత భాగాన్ని యూపీఐ ద్వారా లేదా ఏటీఎంల నుండి విత్‌డ్రా చేసుకునే వెసులుబాటు కల్పించే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. అత్యవసర పరిస్థితుల్లో లేదా ఆకస్మికంగా నగదు అవసరమైనప్పుడు, బ్యాంక్ ఖాతా నుండి డబ్బు తీసినంత సులభంగా పీఎఫ్ మొత్తాన్ని పొందే అవకాశం ఇది కల్పిస్తుంది. ఇది ముఖ్యంగా మధ్యతరగతి మరియు తక్కువ ఆదాయ వర్గాల వారికి ఆర్థిక భరోసానిస్తుంది.వాడకంలో లేని పీఎఫ్ ఖాతాదారులకు గుడ్ న్యూస్.. క్లెయిమ్‌తో పని లేకుండా జ్యూఖీ మొత్తం నేరుగా మీ బ్యాంక్ అకౌంట్‌లోకి.వాడకంలో లేని పీఎఫ్ ఖాతాదారులకు గుడ్ న్యూస్.. క్లెయిమ్‌తో పని లేకుండా జ్యూఖీ మొత్తం నేరుగా మీ బ్యాంక్ అకౌంట్‌లోకి. తన బ్యాకెండ్ వ్యవస్థను 'కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్స్' తరహాలో పునఃరూపకల్పన చేస్తోంది. దీనివల్ల ఒక ఉద్యోగి దేశంలో ఎక్కడ ఉన్నా, ఏ ప్రాంతీయ కార్యాలయ పరిధిలో ఉన్నా తన ఖాతాను రియల్ టైమ్‌లో పర్యవేక్షించవచ్చు. ఉద్యోగాలు మారినప్పుడు పాత ఖాతాను కొత్త కంపెనీకి బదిలీ చేయడం ఇప్పుడున్న దానికంటే వేగంగా, ఆటోమేటిక్‌గా జరుగుతుంది.

ఎనిమిది కోట్లకు పైగా ఉన్న క్రియాశీల సభ్యులకు మెరుగైన సేవలందించడానికి ఈ కేంద్రీకృత వ్యవస్థ దోహదపడుతుంది. అయితే, పీఎఫ్ డబ్బును సులభంగా తీసుకోవడానికి అనుమతిస్తున్నప్పటికీ, పదవీ విరమణ లక్ష్యం దెబ్బతినకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోంది. డబ్బు తీసుకోవడం సులభతరం చేస్తూనే, అనవసరంగా నిధులను ఖర్చు చేయకుండా కొన్ని పరిమితులను లేదా నిబంధనలను విధించే అవకాశం ఉంది. దీనివల్ల అత్యవసర అవసరాలు తీరడంతో పాటు, వృద్ధాప్యానికి కావాల్సిన భారీ నిధి భద్రంగా ఉంటుంది.క్లుప్తంగా చెప్పాలంటే.. 3.0 అనేది కేవలం ఒక సాంకేతిక అప్‌డేట్ మాత్రమే కాదు. ఇది ఒక సామాజిక మార్పు. నిశ్చలంగా ఉండే ఒక పొదుపు నిధిని, చైతన్యవంతమైన డిజిటల్ ఆర్థిక సాధనంగా మార్చడం ద్వారా నేటి యువ ఉద్యోగులకు తమ సొంత డబ్బుపై పూర్తి పారదర్శకత, నియంత్రణ లభిస్తుంది. భారతదేశం డిజిటల్ ఎకానమీ దిశగా వేస్తున్న అడుగుల్లో ఇది ఒక మైలురాయిగా నిలిచిపోనుంది.

# గ్యాస్ సంక్షోభం చిన్న సిలిండర్లను తీసుకురానున్న చమురు మార్కెటింగ్ కంపెనీలు

పశ్చిమాసియాలో నెలకొన్న ఇరాన్ యుద్ధం కారణంగా తలెత్తిన చమురు, గ్యాస్ సంక్షోభం భారతీయ గృహాలపై నేరుగా ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలో ాావీజం కంపెనీలు కీలక నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ఎకనామిక్ టైమ్స్ ప్రచురించిన కథనం ప్రకారం.. భారత ప్రభుత్వ రంగ చమురు సంస్థలు (ాావీజం) గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఒక కీలక మార్పును పరిశీలిస్తున్నాయి.ప్రస్తుతం భారత్‌లో గృహ అవసరాల కోసం 14.2 కిలోల ఎల్పీజీ) సిలిండర్లను వాడుతున్నాము. అయితే, ఇరాన్ యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా గ్యాస్ దిగుమతులు తగ్గడం, దేశీయ నిల్వలు పడిపోవడంతో.. చమురు సంస్థలు ఒక వినూత్న వ్యూహాన్ని అమలు చేయాలని భావిస్తున్నాయి. దీని ప్రకారం 14.2 కిలోల సామర్థ్యం ఉన్న సిలిండర్లలో కేవలం 10 కిలోల గ్యాస్‌ను మాత్రమే నింపి వినియోగదారులకు సరఫరా చేయాలని యోచిస్తున్నాయి.సాధారణంగా ఒక 14.2 కిలోల సిలిండర్ సగటు గృహ అవసరాలకు 35 నుండి 40 రోజుల వరకు వస్తుంది. కానీ ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో.. 10 కిలోల రిఫిల్‌ను అందించడం ద్వారా అది సుమారు ఒక నెల పాటు వస్తుందని, తద్వారా అందుబాటులో ఉన్న పరిమిత నిల్వలను ఎక్కువ మంది వినియోగదారులకు పంచవచ్చని



కంపెనీలు భావిస్తున్నాయి. ఒకవేళ ఈ నిర్ణయం అమలులోకి వస్తే, ఎంశ్రీఅఅంవతీం ధరను కూడా ఆ మేరకు తగ్గించి, దానిపై ఎంత గ్యాస్ ఉందో తెలిపే స్టిక్కర్లను అంటిస్తారు.ఉజ్వల పథకం ఎఫెక్ట్.. దేశంలో రికార్డు స్థాయికి పెరిగిన వినియోగం..డిమాండ్ ఎంతలా అంటే..భారతదేశం తన గ్యాస్ అవసరాలలో సుమారు 60 శాతం దిగుమతులపైనే ఆధారపడుతుంది. ఇందులో దాదాపు 90 శాతం గల్ఫ్ దేశాల నుండే వస్తుంది. అయితే, ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హార్ముజ్ జలసంధి గుండా నౌకల రాకపోకలు యుద్ధం వల్ల స్తంభించిపోయాయి. గత వారం కేవలం రెండు నౌకలు మాత్రమే ఈ జలసంధిని దాటి భారత్‌కు చేరుకున్నాయి. సుమారు ఆరు భారతీయ గ్యాస్ ట్యాంకర్లు ఇప్పటికీ పర్షియన్ గల్ఫ్‌లోనే నిలిచిపోయాయి.పెట్రోలియం మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ తెలిపిన వివరాల ప్రకారం.. దేశంలో ఎల్పీజీ సరఫరా పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. అందుకే అందుబాటులో ఉన్న గ్యాస్‌ను పొదుపుగా వాడుకోవాలని ప్రభుత్వం పదేపదే సూచిస్తోంది. యుద్ధం ప్రారంభమైన కొత్తలో వాణిజ్య అవసరాలకు (హోటళ్లు, పరిశ్రమలు) గ్యాస్ సరఫరాను ప్రభుత్వం నిలిపివేసింది. అయితే ఇప్పుడు వారి కార్యకలాపాలు దెబ్బతినకుండా ఉండటానికి 40 శాతం కోటాను పునరుద్ధరించింది.ఈ అదనపు సరఫరా కారణంగా గృహ అవసరాల కోసం ఉన్న నిల్వలపై మరింత ఒత్తిడి పెరుగుతోంది. మార్చి మొదటి పక్షంలో దేశవ్యాప్తంగా గ్యాస్ వినియోగం 17 శాతం మేర తగ్గింది. ఇది సరఫరాలో ఉన్న ఇబ్బందులను స్పష్టం చేస్తోంది. ఈ నేపథ్యంలో చమురు సంస్థలు ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా (అర్జెంటీనా మరియు అమెరికా నుండి) గ్యాస్ దిగుమతి చేసుకునే ప్రయత్నాలు కూడా చేస్తున్నాయి.సిలిండర్లలో గ్యాస్ పరిమాణాన్ని తగ్గించడం అంత సులభం కాదు. దీనికోసం బాట్లింగ్ ప్లాంట్లలోని బరువు చూసే యంత్రాలను (ఔవఅస్త్రప్టఅస్త్ర ంఎర్వఎం) తిరిగి సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. అంతేకాకుండా, గ్యాస్ పరిమాణం తగ్గించడం వల్ల ప్రజల్లో అయోమయం నెలకొనే ప్రమాదం ఉంది. కొన్ని రాష్ట్రాల్లో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, గ్యాస్ కొరత, ధరల అంశం రాజకీయంగా కూడా కీలకం కానుంది.

# అమెరికాతో చర్చలేమి జరగలేదు

## ట్రంప్ వ్యాఖ్యలను ఖండించిన ఇరాన్

## ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిందనే భయంతోనే



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్- ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ప్రస్తుతం ప్రపంచ రాజకీయాల్లో అత్యంత కీలకాంశంగా మారాయి. ఇరాన్‌తో జరిపిన సంభాషణలు 'ఫలవంతంగా' సాగాయని, త్వరలోనే ఒక ప్రధాన ఒప్పందం కుదిరే అవకాశం ఉందని ట్రంప్ ప్రకటించడం విశేషంగా చెప్పుకోవచ్చు. అయితే, ఈ వార్తలను టెహ్రాన్ తీవ్రంగా ఖండించింది.బాంబు దాడులు ప్రారంభమైన గత 24 రోజుల్లో అమెరికాతో తాము ఎలాంటి ప్రత్యక్ష చర్చలు జరపలేదని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ట్రంప్ చేస్తున్న ఈ వ్యాఖ్యలు కేవలం 'మానసిక యుద్ధం'లో భాగమేనని, ఆర్థిక మార్కెట్లను ప్రభావితం చేయడానికి ఆయన ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని ఇరాన్ అధికారులు ఆరోపిస్తున్నారు.ఈ ఘర్షణకు ప్రధాన కేంద్రబిందువుగా ఉన్న హార్ముజ్ జలసంధి విషయంలో ట్రంప్ తన వ్యూహాన్ని కొంత మార్చినట్లు కనిపిస్తోంది. గతంలో ఇరాన్ ఇంధన మౌలిక సదుపాయాలను ధ్వంసం చేస్తామని హెచ్చరించిన ఆయన.. తాజాగా తన గడువును మరో ఐదు రోజుల పాటు పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. తన రాయబారి స్టీవ్ విట్కాఫ్, జారెడ్ కుష్నర్ ఇరాన్ ప్రతినిధులతో అత్యంత బలమైన చర్చలు జరిపారని ఆయన పేర్కొన్నారు.ఈ గడువు ముగిసేసరికి అందరికీ ఆమోదయోగ్యమైన ఒక మంచి ఒప్పందం కుదురుతుందని తాను ఆశిస్తున్నట్లు ట్రంప్ వెల్లడించారు. అమెరికా వైపు నుండి రాజీ సంకేతాలు వస్తున్నట్లు కనిపిస్తున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం దాడులు కొనసాగుతూనే ఉండటం గమనార్హం.ఇరాన్ యుద్ధం.. హార్ముజ్ జలసంధిపై టెహ్రాన్ కీలక ప్రకటన.. ట్రంప్‌కు గట్టి వార్నింగ్ ఇరాన్ యుద్ధం.. హార్ముజ్ జలసంధిపై టెహ్రాన్ కీలక ప్రకటన.. ట్రంప్‌కు గట్టి వార్నింగ్మరోవైపు, ఇరు దేశాల మధ్య ప్రత్యక్షంగా మాటలు కలవకపోయినా, తెరవెనుక పాకిస్తాన్, ఈజిప్ట్, ఒమన్ వంటి దేశాలు మధ్యవర్తిత్వం వహిస్తున్నట్లు అంతర్జాతీయ కథనాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా పాకిస్తాన్ సైన్యాధిపతి అసిమ్ మునీర్‌తో ట్రంప్ మాట్లాడినట్లు సమాచారం. ఈ వారంలో ఇస్లామాబాద్‌లో అమెరికా - అధికారుల మధ్య రహస్య భేటీ జరిగే అవకాశం ఉందని..జేడీ వాన్స్ వంటి కీలక నేతలు ఈ చర్చల్లో పాల్గొనవచ్చని ఊహాగానాలు వెలువడుతున్నాయి. అయితే ఈ చర్చల వివరాలను అధికారికంగా ధృవీకరించడానికి వైట్ హౌస్ నిరాకరించింది.యుద్ధం కారణంగా ప్రపంచ చమురు, సహజ వాయువు సరఫరాకు ఆటంకం ఏర్పడటంతో ఆర్థిక మార్కెట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. హార్ముజ్ జలసంధి వాస్తవంగా మూసివేయబడటం వల్ల ప్రపంచ ఆర్థిక సంక్షోభం తలెత్తుతుందనే భయాలు పెరిగాయి. ట్రంప్ చర్చల ప్రకటన తర్వాత చమురు ధరలు కొంత తగ్గినప్పటికీ, పరిస్థితి ఇంకా అస్థిరంగానే ఉంది.ఇరాన్ మాత్రం గల్ఫ్ ప్రాంతం నుండి అమెరికా సైనిక ఉనికిని అంతం చేయాలని.. యుద్ధ నష్టానికి పరిహారం చెల్లించాలని పట్టుబడుతోంది. ఈ కఠినమైన డిమాండ్ల మధ్య, ట్రంప్ ఆశిస్తున్న 'సమగ్ర పరిష్కారం' ఎంతవరకు సాధ్యమవుతుందనేది ఈ ఐదు రోజుల గడువు ముగిసిన తర్వాతే తేలనుంది.

# బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ రికార్డ్స్ బ్రేక్..



ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర 'ధురంధర్ 2' సినిమా సంచలనాలు సృష్టిస్తోంది. బీభత్సమైన అంచనాలతో బరిలోకి దిగిన ఈ మూవీ ఉత్తరాదితో పాటు దక్షిణాదిలోని బీ,సీ సెంటర్లలోనూ హవా చూపిస్తుండటం ట్రేడ్ వర్గాలని ఆశ్చర్యపరుస్తోంది. మొదటి రోజు నుంచి వందల కోట్ల వసూళ్లు సాధిస్తున్న ఈ చిత్రం ఇప్పుడు తొలి వీకెండ్ పూర్తయ్యేసరికి ఊహించని రికార్డులు సొంతం చేసుకుంది. ఇంతకీ నాలుగు రోజుల కలెక్షన్స్ ఎన్ని కోట్లు వచ్చాయంటే? తొలి వీకెండ్ పూర్తయ్యేసరికి 'ధురంధర్ 2' చిత్రానికి రూ.750 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. ఆదివారం ఒక్కరోజే కేవలం మన దేశంలోనే రూ.115 కోట్లు వచ్చినట్లు తెలుస్తోంది. ఇదో రికార్డ్. ఇప్పటివరకు వీకెండ్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా 'పుష్ప 2' రూ.762 కోట్లతో అగ్రస్థానంలో ఉండగా.. దీని తర్వాతి స్థానంలోకి 'ధురంధర్ 2' వెళ్లింది. ఈ క్రమంలోనే బాహుబలి 2 (రూ.591 కోట్లు), ఆర్‌ఆర్‌ఆర్ (రూ.470 కోట్లు), కల్కి 2898 ఏడీ (రూ.500 కోట్లు) తదితర రికార్డులు బ్రేక్ చేసింది. మరోవైపు బాలీవుడ్‌లోనూ ఇప్పటివరకు షారుఖ్ ఖాన్ 'పఠాన్' పేరిట రూ.287 కోట్ల కలెక్షన్స్ రికార్డ్ ఉంది. దీన్ని 'ధురంధర్ 2' అధిగమించడంతో పాటు సరికొత్త ఘనత సాధించింది. చూస్తుంటే ఇప్పుడప్పుడే ఈ చిత్ర రచ్చ ఆగేలా లేదు. తొలి వారం పూర్తయ్యేసరికి రూ.1000 కోట్లు సాధించడం పక్కా అనిపిస్తుంది. అలానే రూ.2000 కోట్ల మార్క్‌ని కూడా త్వరలోనే అందుకునే అవకాశముందని విశ్లేషకులు మాట్లాడుకుంటున్నారు.



# ముంబై స్లమ్స్‌లో విజయ్ దేవరకొండ 'రౌడీ జనార్ధన'..!

టాలీవుడ్ యాక్టర్ విజయ్ దేవరకొండ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి రాహుల్ సంకీర్త్యన్‌తో చేస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా. విజయ్ మరోవైపు దిల్ రాజు నిర్మాణంలో రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఓ రూరల్ మాస్ డ్రామాకు కమిటవగా.. ఈ చిత్రానికి రౌడీ జనార్ధన అనే టైటిల్ కూడా ఖరారు చేశారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో గ్రాండ్ స్కేల్‌లో ఉండబోయే యాక్షన్ సీక్వెన్స్‌ను విజయ్ టీం డిజైన్ చేస్తుందట. ముంబై స్లమ్స్ ఏరియాలో రాబోయే హై ఆక్టేన్ ఫైట్ సీక్వెన్స్ సినిమాకే హైలెట్‌గా నిలువబోతుందట. ఇంటెన్స్, రియలిస్టిక్ యాక్షన్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా ఈ ఎపిసోడ్ ఉండనుందని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే విజయ్ దేవరకొండ ట్రాన్స్‌ఫార్మేషన్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేస్తుంది. రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో రియల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రంలో విజయ్ పాత్ర పేరు జనార్ధన్ కాగా, ఆయన నాన్న పేరు కూడా జనార్ధనేనని ఇన్‌సైడ్ టాక్. విజయ్ దేవరకొండకు 'రౌడీ' అనే ట్యాగ్ ఎప్పటి నుంచో ఉంది. ఇప్పుడు రౌడీ టైటిల్‌తో సినిమా వస్తుండడంతో ఫ్యాన్స్ అంతా ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఈ సినిమాతో విజయ్ తన విశ్వరూపం చూపించనున్నాడని కామెంట్ చేస్తున్నారు.



# 'తెరచాప' ట్రైలర్ రిలీజ్

అనన్య క్రియేషన్స్ బ్యానర్‌పై కైలాష్ దుర్గం నిర్మాతగా తీస్తున్న సినిమా 'తెరచాప'. జోయల్ జార్జ్ దర్శకత్వం వహించారు. నవీన్ రాజ్ శంకరపు, పూజ సుహాసిని, శ్రీలు హీరోహీరోయిన్లుగా నటించారు. రాజీవ్ కనకాల, పృథ్వీరాజ్, జగదీష్ ప్రతాప్ తదితరులు ఇతర పాత్రలు చేశారు. ప్రజల్ క్రిష్, ఎం.ఎల్ రాజా సంగీతాన్ని అందించారు. విడుదల తేది దగ్గరవుతున్న సందర్భంగా ఈ సినిమా ట్రైలర్ ను విడుదల చేశారు. తెరచాప ట్రైలర్ చూస్తుంటే సముద్రతీరంలో జరిగే ఒక ఊరి కథలా అనిపిస్తుంది. ఊరంటే మనుషుల మధ్య ప్రేమ, ఆప్యాయతలుతో పాటు రాజకీయాలు, భేద భావాలు ఉండడమూ సహజమే. అలాంటి పరిస్థితుల మధ్య ఒక యువకుడు తన ఊరిలో ఉన్న పరిస్థితులపై ఎలా పోరాడాడు? అనేదే స్టోరీ.



# మైక్రో ఫైనాన్స్ మోసాలపై సింగర్ మంగ్లీ క్లారిటీ

**నా పేరుతో డబ్బులు వసూలు చేస్తే నమ్మొద్దు..**

ప్రఖ్యాత ఫోక్ సింగర్ మంగ్లీ పేరుతో మైక్రో ఫైనాన్స్ వ్యాపారం జరుగుతోందని వస్తున్న వార్తలపై ఆమె ఘాటుగా స్పందించారు. తనకు అలాంటి ఎలాంటి వ్యాపారాలతో సంబంధం లేదని స్పష్టం చేస్తూ, సోషల్ మీడియా వేదికగా ఓ అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల కొందరు వ్యక్తులు మంగ్లీ పేరును ఉపయోగిస్తూ మైక్రో ఫైనాన్స్ పేరిట డబ్బులు వసూలు చేస్తున్నారనే వార్తలు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆమె స్పందిస్తూ, "నా పేరుతో డబ్బులు సేకరిస్తున్నారని వస్తున్న వార్తలు పూర్తిగా అసత్యం. నాకు ఆ వ్యక్తులతో గానీ, వారి ఫైనాన్స్ వ్యాపారాలతో గానీ ఎలాంటి సంబంధం లేదు" అని తెలిపారు. మంగ్లీ తన ప్రకటనలో , తనను మరియు తన కుటుంబ సభ్యులను చాలా మంది ప్రొఫెషనల్ ఈవెంట్స్ కోసం సంప్రదిస్తుంటారని చెప్పారు. అయితే, ఆ ఈవెంట్స్‌కు సంబంధించిన ఆహ్వానాల వరకే తమకి పరిచయం ఉంటుందని, వారి వ్యక్తిగత వ్యాపారాల గురించి తాము ఎలాంటి బాధ్యత వహించబోమని స్పష్టం చేశారు. అలాగే, తన పేరును ఉపయోగించి మోసాలకు పాల్పడటం అన్యాయమని, ఇది తన వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కరెన్సీ వీడియోలు, ఫైనాన్స్ వ్యవహారాలకు తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని ఆమె మరోసారి క్లియర్ చేశారు. నా ప్రొఫెషనల్ ఈవెంట్స్ తప్ప నాకు ఎలాంటి వ్యాపారాలు లేవు. ఎవ్వరైనా నా పేరు చెప్పి డబ్బులు అడిగితే దయచేసి నమ్మకండి. అలాంటి మోసాలకు గురైన వారికి న్యాయం చేయాలని పోలీస్ శాఖను కోరుతున్నాను అని మంగ్లీ విజ్ఞప్తి చేశారు. ఈ ప్రకటనతో, మంగ్లీ పేరును వాడుకొని జరుగుతున్న మోసాలపై ప్రజల్లో అవగాహన పెరిగే అవకాశం ఉంది. ఇకపై ఇలాంటి ఘటనలపై జాగ్రత్తగా ఉండాలని ఆమె అభిమానులకు సూచించారు.ఇక ఇదిలా ఉంటే ఇటీవల మంగ్లీ పాన్-ఇండియా చిత్రం ఖఃణ: ది డెవిల్ సినిమా కోసం ఒక పాట పాడింది. 'సర్కే చునర్ తేరి సర్కే' పాటలో డబుల్ మీనింగ్ లిరిక్స్ ఉన్నాయనే ఆరోపణలతో సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.ఈ క్రమంలో మంగ్లీ సోషల్ మీడియాలో స్పందిస్తూ... 'ప్రజల భావోద్వేగాలను గౌరవిస్తూ ఈ పాటను తొలగించాం. అనుకోకుండా జరిగిన పొరపాటుకు హృదయపూర్వక క్షమాపణలు' అని తెలిపారు.వీశీజఱవం

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.